విశాలాంధ్ర
కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు
మంగళవారం 11 మార్చి 2025 8 పేజీలు

ఆర్‌డబ్ల్యుఎస్ పనులు లేబర్ సొసైటీకి అప్పగించాలి

జల్లి విల్సన్, సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా పథకం (ఆర్‌డబ్ల్యుయస్)లో ఏళ్ల తరబడి పని చేస్తున్న కార్మికులకు పనులు అప్పగించాలని మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆర్‌డబ్ల్యుయస్ కార్యాలయంలో ఇంచార్జ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ విద్యాసాగర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద మోడల్ స్కీంగా మైలవరం పైలెట్ ప్రాజెక్టులో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలులోకి ఈ సంవత్సరం తీసుకురావాలని కోరారు. 25 ఏళ్లు పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు లేబర్ కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ పనులు సొసైటీకి కేటాయించి కార్మికులు ఆర్థిక పురోగతికి తోడ్పాలని కోరారు. కాంట్రాక్టులు ఇస్తున్న జీతాలతో కుటుంబాలు గడవక -మిగతా 2 లో ...

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : మంగళవారం సా॥ : 6:22
సహరి : బుధవారం ఉ॥ : 5:00

గొంతెండుతోంది!

- ఏళ్లుగా తొలగని తాగునీటి కష్టాలు
- బొల్లాపల్లిలో మండలంలో వేధిస్తున్న తాటినీటి సమస్య
- వెయ్యి అడుగులు తీసినా బోర్లలో కానరాని నీటి చెమ్మ
- పట్టించుకోని పాలకులు
- స్థానికుల ఆగ్రహం

సహకరించని ప్రకృతి... కనికరించని పాలకులు... నిర్లక్ష్యానికి నిలువుటద్దం... ఏటేటా కన్నీటి యుద్ధం.... ఇది పల్నాడు జిల్లాలోని మారుమూల మండలమైన బొల్లాపల్లి మండలం దీనగాథ. స్వాతంత్రం సాధించి దశాబ్దాలు గడుస్తున్న గ్రామాలకు కనీసం తాగునీరు సౌకర్యం కల్పించలేని పాలకుల అసమర్థతకు, నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా బొల్లాపల్లి మండలం నేటికీ సాక్ష్యంగా నిలుస్తోంది.

విశాలాంధ్ర-బొల్లాపల్లి: ఐదేళ్లకోసారి ఎన్నికల్లో పార్టీ నేతల హామీలన్నీ ఆచరణలో నీటి మూటలుగానే మిగులుతున్నాయి తప్ప అన్యం పుణ్యం తెలియని అమాయక బొల్లాపల్లి మండల గ్రామీణ ప్రాంత వాసుల కు మాత్రం నీటి కష్టాలు తప్పడం లేదు .ప్రభుత్వాలు మారిన, ప్రజా ప్రతినిధులు మారిన ఆ ప్రాంత ప్రజల నీటి కష్టాలు మాత్రం మారనేలేదు. ఎప్పటికప్పుడు హామీల ఎర వేసి ఓట్లు దండుకుంటున్న ప్రజాప్రతినిధులు ఎన్నికల అనంతరం గెలిచి గద్దినెక్కాక ఓడ మల్లన్న బోడి మల్లన్న సామెత గానే సాగదీస్తున్నారు తప్ప -మిగతా 2 లో ...

దేవదాయ, ధర్మదాయ పరిధి నుంచి రైతుల భూములను మినహాయించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం చమళ్ళమూడి గ్రామానికి చెందిన రైతులు సాగు చేసుకుంటున్న భూములను, అదేవిధంగా మేడికొండూరు మండలం మేడికొండూరు గ్రామం, జంగంగుంట్ల గ్రామ రైతులు కలిసి సాగు చేసుకుంటున్నా భూములను దేవాదాయ, ధర్మాదాయ పరిధి నుంచి మినహాయించాలని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంబంధిత గ్రామాల రైతులతో కలిసి సోమవారం -మిగతా 2 లో ...

చింతలపూడిని బాగు చేయండి

విశాలాంధ్ర-గంపలగూడెం : చింతలపూడి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో కేవలం రూ.30 కోట్లు కేటాయించడం దారుణమని,

పాడైపోయిన లాకులు బాగు చేయటానికి కూడా అవి సరిపోవని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. తిరువూరులోని సుంకర వీరభద్ర రావు సీపీఐ కార్యాలయంలో సోమవారం ఆయన -మిగతా 2 లో ...

నేటి నుంచి సామూహిక ఎలుకల నివారణ

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈనెల 11న జిల్లాలో వరిసాగు చేసిన గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఎలుకల యాజమాన్యపై రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాల గట్లుపై -మిగతా 2 లో ...

ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలు

ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బందిపడుతున్న విషయం మంత్రి లోకేష్ దృష్టికి వచ్చింది. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(ఎంఈఐఎల్)ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. లోకేష్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఎంఈఐఎల్ ఫౌండేషన్ రూ. 2.4 కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఓలెక్ట్రా 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఆర్‌డబ్ల్యుఎస్ పనులు లేబర్ సొసైటీకి అప్పగించాలి

నానా కష్టాలు పడుతున్నారని అన్నారు. . ఈ విధానానికి స్వస్తి పలికి వెసులుబాటు కల్పించేందుకు సొసైటీలకు అప్పగించాలని కోరారు. కంచికచర్ల స్కీంలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ చట్ట పరిధిలో కల్పించవలసిన ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించడంలేదని వివరించగా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటానని యస్‌ఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు జి రాము, సురేష్, శ్రీమన్నారాయణ, వెంకటేశ్వరరావు, పి సువర్ణకుమార్, పి వేణు తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ, ధర్మదాయ పరిధి నుంచి రైతుల భూములు మినహాయించాలి

కలెక్టరేట్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజాస్పందన వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ చమళ్ళమూడి గ్రామ రైతులు 1956 నుంచి సాగు చేసుకుంటున్న భూములను 22ఏ1సీ నిషేధిత జాబితాలో చేర్చడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వద్ద పాస్ పుస్తకాలు, ఫార్మ్1బీ, అడంగల్ ఫారాలు, టైటిల్ డీడ్ ఉన్నాయని, పక్కా రిజిస్ట్రేషన్లు కల్పించి ఉన్నాయని చెప్పారు. అలాంటిది దేవదాయ శాఖ వారు చిన్న, సన్నకారు రైతులను ఈ విధంగా బాధపెట్టడం సమంజసం కాదని అన్నారు. మేడికొండూరు మండలం మేడికొండూరు గ్రామం, జంగంగుంట్ల పాలెం రైతులు కలిసి సాగు చేసుకుంటున్న భూములను దేవదాయ ధర్మాదాయ పరిధి నుంచి మినహాయించాలని వారు 1940 నుంచి 2016 వరకు పక్కా రిజిస్ట్రేషన్లు పొంది సాగు చేసుకుంటున్నారని చెప్పారు. 2013లో వచ్చిన ఎండోమెంట్ చట్టప్రకారం ఆ భూములను ఎండోమెంట్ పరిధిలో వస్తుందని ఆన్‌లైన్‌లో చూపిస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రైతులందరిని సమీకరించి రాబోవు రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, కాబోతు ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.జగన్నాధం, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, చమళ్ళమూడి గ్రామ రైతులు కొడాలి నాగేశ్వరరావు, తలపనేని స్టాలిన్, చిలుకూరి గోపీనాథ్, నల్లపనేని సాంబశివరావు, మన్నవ రాంప్రసాద్, గొట్టిపాటి సంతోష్, రావిపాటి రాంబాబు, మేడికొండూరు రైతులు కుర్ర నారాయణ, ఉమా, దేవుని దయ తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిని బాగు చేయండి

మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు సమస్యలపై అసెంబ్లీలో వినిపిస్తున్నారని కానీ ఇక్కడ అలాంటిదేమీ లేదని ఆయన దుయ్యబట్టారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంపై కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. గతంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేశారని, కానీ నేటికీ పూర్తి కాలేదని శంకర్ విమర్శించారు. గంపలగూడెం మండలంలో కట్టలేరుపై బ్రిడ్జి నిర్మాణానికి ఇప్పటి వరకు ఎటువంటి కార్యాచరణ చేపట్టలేదని ఆయన విమర్శించారు. తక్షణమే కట్టలేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాకర్ల గ్రామ సమీపంలో అటవీ భూములు ఉన్నాయని వాటిలో పరిశ్రమ నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలని ఎలాగో నిరుద్యోగ భృతి లేదని ఈ విధంగానైనా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము. కృష్ణయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి. రాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు. వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి .ఉదయ్, ఎన్టీఆర్ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి మేకల. డేవిడ్, ఏ కొండూరు మండల కార్యదర్శి ముచింతల. వెంకటేశ్వరరావు, విసన్నపేట మండల కార్యదర్శి ఎం. త్యాగరాజు, తిరువూరు మండల కార్యదర్శి నృసింహాద్రి. వనమాలి, గంపలగూడెం మండల కార్యదర్శి సాంబశివరావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్కే. సుభాని, సీనియర్ నాయకులు పసుపులేటి. వెంకయ్య, ఎస్.కె హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలు

బస్టాండు నుంచి ఎన్‌ఆర్ఐ జంక్షన్, డీజీపీ కార్యాలయం మీదుగా ఎయిమ్స్‌కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్‌ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడి వరకు నడుస్తుంది. ఎయిమ్స్‌కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణికులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒక ఛార్జీతో 150 కిలోమీటర్ల వరకు నడపగలదు. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కేవీ ప్రదీప్, ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.కోటిరెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశనేని శ్రీఅనిత, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అమరా సుబ్బారావు, తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు, కొల్లి శేషు, షేక్ రియాజ్, తాళ్ల అశోక్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

గొంతెండుతోంది!

ఆచరణలో ప్రజల నీటి కష్టాలు తీర్చేటందుకు కనీస ప్రయత్నాలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు .గ్రామాల చెంతనే సాగర్ కాలువలు నిండుకుండలా ప్రవహిస్తున్నప్పటికీ ఆయా గ్రామాలకు మాత్రం నీటి చుక్క కూడా అందని పరిస్థితి ఆ ప్రాంత వాసులది. పాలకులు మాడినవృద్ధల్లా వరికపొడిసెల, వాటర్ గ్రిడ్డు, జలజీవన్ వంటి అందమైన పదాలతో ఆశలు కల్పించినప్పటికీ ఆచరణలో అడుగైన కదిలిన దాఖలాలు లేవు .దీంతో బొల్లాపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంత వాసుల కన్నీటి కష్టాలకు ముగింపు పలికే వారు లేక ప్రజలు తీవ్ర నైరాశ్యానికి గురవుతున్నారు. మండలంలోని ముఖ్యంగా కండ్రిక ,గుట్లపల్లి, గంగుపల్లి, రేమిడిచర్ల ,రావులపురం, సోలాయపాలెం, గండిగనుమల, గరికపాడు గుమ్మ నంపాడు, దోమల గుండం, అయ్యన్నపాలెం తదితర గ్రామాలలో నీటి కష్టాలు నిరంతరం వెంటాడుతున్నాయి. వేసవికాలం వస్తేనే తమకు ఆపద కాలం వచ్చినట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు సైతం ఎండిపోయి వెక్కిరిస్తుంటాయి. 1000 అడుగుల లోతుకు తవ్వినప్పటికీ బోర్లకు నీటి చెమ్మ కానరాని పరిస్థితి దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తాగునీటికి ఏటేటా కటకటాలాల్సిందే.. దీంతో ప్రజలు నివాస ప్రాంతాలు వీడి పొలాలలో ఉన్న బోరు బావుల ద్వారా నీరు తోడుకొని గొంతు తడుపుకోవడం జరుగుతుంది. అక్కడ కూడా ప్రతిరోజు రెండు డ్రమ్ముల కన్నా ఎక్కువగా రాని పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో బోరు బావుల నుండి ట్రాక్టర్ల ద్వారా గ్రామ నివాస ప్రాంతాలకు తరలించి అక్కడినుండి కొందరు నీటి వ్యాపారం చేస్తుండటంతో పేదలు కొనుగోలు చేయలేక ఇబ్బందులు గురవుతున్నారు. ప్రధానంగా సాగరు కాలువలు లేని గ్రామాల్లో ఈ విధమైన తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది దశాబ్దాల తరబడి ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ దీనిని నివారించేందుకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిన పాలకులు కనీసం ప్రత్యామ్నాయ చర్యలకు కూడా ముందుకు రాకపోవడం సోచనీయం. మండలంలో అత్యధిక జనాభా కలిగిన గండిగనుమల గ్రామంలో 3000 జనాభాను కేవలం ఒక మినీ ట్యాంకర్ ద్వారా మాత్రమే నీటి సరఫరా జరుగుతుంది. ఇది చాలి చాలని పరిస్థితి .చాలా చోట్ల మోటార్లు సైతం కాలిపోయి రిపేర్లకు వచ్చాయి. గ్రామాలలో బోర్ల నీటి వనరులు లేకపోవడంతో ప్రజలు బిందెలు నెత్తిన పెట్టుకొని పొలం బాట పడుతున్నారు .పంట పొలాల్లోని బోరుబావులు నుండి ఒక బిందె నీటిని తెచ్చుకుంటూ రోజులు గడుపుకుంటున్నారు. కొందరికి అవి కూడా వచ్చే పరిస్థితి లేక నిరీక్షించాల్సి వస్తుంది .మరి కొంతమంది నీటి కోసం కూలి పనులను మానుకొని నీళ్ల కోసం నాన యాతన పడాల్సి వస్తుంది.

మండలంలో మెజార్టీ గ్రామాలలో గిరిజనం ఎక్కువ ఉండటం ,నిరక్షరాస్యత, పేదరికం వంటివి ఒకవైపు వెంటాడుతున్న కారణంగా పాలకులు సైతం వీరి పట్ల మరింత నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంటారు .దశాబ్దాలుగా నీటి కష్టాలు ఎదురవుతున్న పాలకులు పట్టించుకోకపోవడంతో గ్రామీణ పేదలు తీవ్ర వేదనకు గురవుతున్నారు. .వీటి శాశ్వత పరిష్కారానికి వాటర్ గ్రిడ్డు పథకం త్రాగునీటితో పాటు సాగునీటి సమస్యల పరిష్కారానికి వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణం వంటి వి నేటికీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి .అదుగో పథకం అంటే ఇదిగో శంకుస్థాపన అన్నట్లు పాలకులు కాలం వెళ్ళదీస్తున్నారే తప్ప కనికరం చూపించటం లేదు. ఎన్నికల ముందు వరికి పూడిసెల ప్రాజెక్టు ప్రజలు ముంగిట వాలిపోయిందని హామీలు ఇచ్చిన నేతలు దాని అమలుకు ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఒక్క రూపాయి కూడా కేటాయింపు చేయించలేకపోయారు .ఇది పాలకుల అసమర్థతకు నిర్లక్ష్యానికి తార్కాణ. పాలకులతో పాటే అధికారులు అన్న చందంగా వేసవిలో కనీస ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నతాధికారులకు ఉత్తరాలు రాశాం ఆదేశాలు వస్తున్నాయి అంటూ కాలం వెలదీస్తుంటారు . ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి అమాయక ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడం ద్వారా ఇన్నాళ్లు చేసిన నిర్లక్ష్యపు పాపాలను కడిగేసుకోవాలని పలువురు కోరుతున్నారు .ఇదే పరిస్థితి ఉంటే భవిష్యత్తులో ఎన్నికల సందర్భంలో ప్రజా ప్రతినిధులను గ్రామీణ ప్రాంతాల్లో సంచరిస్తే సహించబోమని పల్లె జనం మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి సామూహిక ఎలుకల నివారణ

ఎలుక బొరియలను గుర్తించి వాటిలో బ్రోమోడయోలోన్ మందు కలిపిన ఎరను 10 గ్రామాల సొప్పున వేసి మూసివేయాలన్నారు. ఈ మందును రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుల నుంచి ఉచితంగా పొందవచ్చన్నారు. పంటను కాపాడుకోవాలంటే ఒకేసారి అన్ని పొలాల్లోనూ సామూహిక ఎలుకల నిర్మూలన జరగాలన్నారు. విత్తనం విత్తిన నాటి నుంచి కోత వరకు ఎలుకలు వరి పంటపై దాడిచేసి నష్టం కలిగిస్తాయని, వివిధ దశల్లో ఎలుకలు కలుగజేసే నష్ట నివారణ చర్యల్లో రైతులు పాల్గొని అధికారులను సహకరించాలని, ఎలుకలను సమూలంగా నిర్మూలించి సమగ్ర వ్యవసాయ పద్ధతులు పాటించటంలో అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో లక్ష్మీనరసింహం, జిల్లా వ్యవసాయాధికారి విజయకుమారి, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్థక అధికారి డా.హనుమంతరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేకాధికారి జ్యోతి పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా వచ్చే అర్జీల పరిష్కారంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సోమవారం ప్రజా ఫిర్యాదుల వేదిక నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణత ప్రమాణాల మేరకు పరిష్కరించటమే ప్రధానమన్నారు. అధికారులు అర్జీదారునితో నేరుగా మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. డివిజన్, మండలస్థాయిల్లో నిర్వహించే గ్రీవెన్స్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రతేకాధికారి జ్యోతి పాల్గొన్నారు.

జెప్టో సూపర్‌సేవర్ నూతన ప్రచార కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శీఘ్ర వాణిజ్య వేదిక అయిన జెప్టో తన సూపర్‌సేవర్ ప్రచారాన్ని ఆవిష్కరించింది. ఇందులో సూపర్ స్టార్ ఎన్టీఆర్ ఈ ప్రచారం జెప్టోపై అమ్మకందారులచే నిర్వహించబడిన అజేయమైన ధరలను హైలైట్ చేస్తుందనిజెప్టోలోని చీఫ్ బ్రాండ్, కల్చర్ ఆఫీసర్ చందన్ మెండిరాట్టా చెప్పారు. జూనియర్ ఎన్ టీఆర్ తన ప్రత్యేకమైన తీవ్రత మరియు మనోజ్ఞతను ప్రచారానికి జోడిస్తుందన్నారు. జెప్టోతో సహకరించడం ఒక జెప్టో యొక్క పొదుపు ఈ ప్రచారం వేగవంతమైన స్మార్ట్ షాపింగ్ యొక్క ఉత్సాహాన్ని రేకెత్తిస్తుందన్నారు. ఎన్టీఆర్ జూనియర్ యొక్క తీవ్రత జెప్టో యొక్క ఆత్మకు సరైన మ్యాచ్, శీఘ్ర షాపింగ్ యొక్క థ్రిల్‌ను గణనీయమైన పొదుపుతో మిళితం చేస్తుందన్నారు. సూపర్‌సేవర్‌ను ప్రారంభించినందుకు, మా ప్లాట్‌ఫామ్‌లో కనిపించే ధరలను ప్రారంభించినందుకు అమ్మకందారులకు ధన్యవాదాలు తెలిపారు.

సావిత్రిబాయి పూలే వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమం స్థానిక దాసరి భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని పాల్గొని ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం ఆమే మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయిని, సంఘసంస్కర్త, స్త్రీల విముక్తి ప్రదాత, గొప్ప దార్శనికురాలు, తన జీవితాన్ని మహిళల చదువు కోసం త్యాగం చేసిన మహా త్యాగమూర్తి, స్త్రీ చదువు పట్ల అప్పటి భారతదేశంలో ఉన్న ఆంక్షలు, మూఢవిశ్వాసాలు, మూఢనమ్మకాలు, హెచ్చుతగ్గులు కులవైశ్యమ్యాలు, పురుషాధిపత్యం, వంటి వాటికి తట్టుకొని నిలబడి, ఎదిరించి భర్త సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే మార్గదర్శకత్వంలో చదువుకొని , అనేక వందల పాఠశాలను స్థాపించి, భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన గొప్ప యోధురాలని కొనియాడారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వారి ఆశయబాటలో నడవాలని, మహిళలకు అక్షరాభ్యాసంతోపాటు, రక్షణ కల్పించే విధంగా మహిళలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు డి రమణమ్మ, డి పుష్పవతి, చింతాడ పార్వతీ, వెలాంగని రాణి, దుర్గ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం యుగంధర్, పరుచూరి రాజేంద్రబాబు, నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు , లంకే సాయి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయి కుమార్, కార్తీక్, షణ్ముఖ ప్రియా తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు : కృష్ణకుమారి

విశాలాంధ్ర-నందిగామ :- నందిగామ పురపాలక సంఘం పరిధిలో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అధికారులకు సూచించారు నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారి ఆదేశాల మేరకు పట్టణంలో రానున్న వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడవలసిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని ఆ దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. సోమవారం పట్టణంలోనే మంచినీటి సరఫరా జరిగే ట్యాంకుల వద్ద నీటి సరఫరా విడుదల కు సంబంధించిన వాల్స్ ను వాటర్ వర్కర్స్ తో కలిసి పరిశీలించారు.

వైసీపీ నేత దుర్మరణం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: వైసీపీ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఓలేటి రాజు(80) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. మృతుని సోదరుడు మండలపరిషత్తు మాజీ ఉపాధ్యక్షుడు ఓలేటి దుర్గారావు కాగా, ఆయన తల్లి కౌసల్యమ్మ గతంలో విస్సన్నపేట పంచాయతీ వార్డు సభ్యురాలిగా పనిచేశారు. రాజు మరణ సమాచారం తెలుసుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు.

సాంకేతికతతో నేరాల అదుపు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: సాంకేతిక సాయంతో నేరాలను వేగవంతంగా నియంత్రించగలుగుతున్నామని ఎస్ఐ జి.రామకృష్ణ తెలిపారు. విస్సన్నపేట మండలంలో పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వీటి సాయంతో నూజివీడు రోడ్డులో ఆదివారం రాత్రి ప్రమాదానికి కారణమైన ఒక లారీని ఒక్కరోజులో స్వాధీనపరుచుకుని, నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. విస్సన్నపేటకు చెందిన ఒక యువకుడు తప్పిపోయిన ఫిర్యాదు గతం నుంచి పెండింగ్‌లో ఉండగా, సెల్‌ఫోన్ సిగ్నళ్ల ఆధారంగా అతనిని గుర్తించి, సోమవారం కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఆయన వివరించారు.

కారు ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరు గ్రామ శివారులో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుడివాడ ఇందిరానగర్ కు చెందిన వాసి రెడ్డి వెంకటేశ్వరరావు (45) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే గుడివాడకు చెందిన వాసి రెడ్డి వెంకటేశ్వరరావు సోమవారం ఉదయం పెదన మండలంలోని చెన్నూరులోని సొంత వ్యవసాయ భూమిలో పనుల నిమిత్తం యాక్టివా స్కూటీ పై వెళుతుండగా మండల పరిధిలోని అంగలూరు గ్రామ సమీపంలో మచిలీపట్నం నుండి గుడివాడ వైపు వెళుతున్న కారు ఎదురుగా వచ్చి స్కూటీ ని ఢీ కొట్టడంతో వాసి రెడ్డి వెంకటేశ్వరరావు తలకు, కాళ్ళు, చేతులకు బలమైన గాయాలయ్యి సంఘటన స్థలంలోనే మరణించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ వెంకటేశ్వరరావు మృతదేహాన్ని గుడివాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే కారును, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రజలను నుంచి 135 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో జరిగింది. బాధితులను నుంచి 135 ఫిర్యాదులు అందాయి. పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డీసీపీ ఏబీటీఎస్ ఉదయరాణి బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. నగదు లావాదేవీలు 30, భార్యభర్తలు, కుటుంబ కలహాలు 25, మహిళా సంబంధిత నేరాలు 18, భూవివాదాలు 22, వివిధ మోసాలకు సంబంధించి 13, కొట్లాట 6, ఇతర వివాదాలు 18, మొత్తం 135 ఫిర్యాదులు అందాయి. ఈ సమస్యలపై డీసీపీ ఉదయరాణి సంబంధిత ఎస్‌హెచ్‌వోలతో చట్టపరిధిలో సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువత పోరు పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-పెదన : యువత పోరు ఉద్యమంలో యువత భాగస్వామ్యం కావాలని పెదన నియోజకవర్గ వైయస్సార్ పార్టీ

సమన్వయకర్త ఉప్పాల.రాము కోరారు . ఈ మేరకు పట్టణంలో వైయస్సార్ పార్టీ కార్యాలయంలో రాము ఆధ్వర్యంలో సోమవారం యువత పోరు పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పెదన మండల ప్రత్యేక ఆహ్వానితులు రాజుల పాటి. అచ్యుత రావు, పెనుమల్లి సర్పంచ్ గరికపాటి రామానాయుడు, కొంకెపూడి సర్పంచ్ దావు బైరవలింగం, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్లను అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరం అందాలను మరింత పెంచే విధంగా జంక్షన్‌లను అభివృద్ధి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా స్థానిక పుష్పహోటల్ సెంటర్‌లోని రెడ్ సర్కిల్, గిరిపురం, ముత్యాలంపాడు తదితర ప్రాంతాల్లో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ సర్కిల్ జంక్షన్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ రాజకీయ నాయకుల విగ్రహాలు పునర్ స్థితికి తీసుకురాకపోవటంతో టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని చీఫ్ సిటీ ప్లానర్‌ను ఆదేశించారు. సైడ్ కాలువల్లో డిసిల్టింగ్ ప్రక్రియ నిరంతరం జరుగుతుండాలని, మ్యాపుల ఆధారంగా డీసిల్టింగ్ చేసిన కాలువను, కలర్ చేసుకుని డీసిల్టింగ్ చేయని కాలువను కవర్ చేయాలని ఆదేశించారు. గిరిపురం, సత్యనారాయణ పురం వద్దగల డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ల ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ, మొక్కలతో అందంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజ్ నీటి ట్రీట్‌మెంట్‌కు తక్షణ చర్యలు తీసుకుని పనులు ప్రారంభించే దిశగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సీఈ శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ సిటీప్లానర్ జీవీజీఎస్‌వీ.ప్రసాద్, ఇన్చార్జి సీఎంవోహెచ్ డా.సురేష్ బాబు, ఎస్ఈలు సత్యనారాయణ, సత్యకుమారి, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, యూసీడీ పీవో వెంకటనారాయణ, హార్టికల్చర్ డీడీ రామ్మోహన్, ఏసీపీ రాంబాబు, బయాలజిస్టు సూర్యకుమార్ నాయక్ పాల్గొన్నారు.

బరియల్ గ్రౌండ్స్‌లో మరుగుదొడ్లు, నీటి సరఫరా

నగరంలోని అన్ని బరియల్ గ్రౌండ్స్‌లో మరుగుదొడ్లు, నీటి సరఫరా వసతులుండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ముత్యాలంపాడులోని స్వర్గపురి, అంబేద్కర్ పార్క్‌ను కమిషనర్ సోమవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బరియల్ గ్రౌండ్స్‌లో అవసరమైన వసతులను కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బరియల్ గ్రౌండ్స్‌లో మౌలిక సదుపాయాలన్నీ కల్పించేందుకు అధికారులు పర్యవేక్షించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ముత్యాలంపాడులోని పార్కును అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పనిచేసి నగరంలోని పార్కులను పర్యవేక్షిస్తూ వాటిలో అవసరమైన వసతులు ఏర్పాటు చేసి ప్రజలకు పార్కుల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమస్యలపై విద్యాశాఖ అధికారికి వినతి

విశాలాంధ్ర-గంపలగూడెం : కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న ఎస్సార్లను అప్డేట్ చేయవలసిందిగా కోరడమైనది. నిబంధనలకు విరుద్ధంగా అప్రజాస్వామ్యకంగా వేసిన ఇంటర్మీడియట్ ఎవిమిదిలేషన్ డ్యూటీలువ ఎరోసారి పునరావృతం కాకుండా చూడాలి. గత వేసవి సెలవులలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొన్న ఉపాధ్యాయులుకు బి ఎల్ ఎస్ ఎస్ ఎస్ ఆర్లో నమోదు చేయాలి చైల్డ్ కేర్ లీవ్ శాంక్షన్ విషయంలో ఉపాధ్యాయుల మధ్య పక్షపాత ధోరణిని గౌరవ విద్యాశాఖ అధికా రూ లు విడనాడాలి సింగిల్ టీచర్స్ పాఠశాలలో సెలవులు పెట్టుకొనుటకు ఇబ్బంది లేకుండా చూడాలి. ఉపాధ్యాయ సంఘాలతో ప్రతినెల కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించాలి. ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఫోన్ చేసినప్పుడు గౌరవ ఎంఈఓలు తగు సమయంలో రెస్పాండ్ కాకపోవడాన్ని నిరసిస్తూ ఇట్టి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని కోరడమైనది.

గ్రంథాలయంలో విద్యార్థుల సందడి

విశాలాంధ్ర-గంపలగూడెం : పెనుగొలను శాఖా గ్రంథాలయంలో పెనుగొలను ఎంపీపీ పాఠశాల విద్యార్థులు సాయంత్రం స్కూల్ తదనంతరం గ్రంథాలయం కు వచ్చి సందడి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వి. నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు ఫోన్ కి అలవాటు పడకుండా మీకు ఉన్న కొద్ది పాటి సమయాన్ని కూడా ఉపయోగించుకోవాలని, పాఠ్యపుస్తకాలు గ్రంథాలయంలో లభించే వివిధ రకాల పుస్తకాలను కూడా చదవటం అలవాటుచేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సభ్యత్వం తీసుకునామని, నిర్వాహకురాలు జె. శ్రీలత తెలిపారు.

కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-వత్సవాయి: మండలంలోని మక్కపేట గ్రామంలో సోమవారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు గ్రామస్తుల సహాయ సహకారాలతో నిర్మించిన కాశీ విశ్వేశ్వర స్వామి పరివార దేవతల గంగమ్మ తల్లి ఆలయాల ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు... ఆలయం వద్ద ధ్వజస్తంభం వేయడంతో గ్రామానికి చెందిన ఆడబిడ్డలు అందరూ కూడా రావడంతో ఊహించని స్థాయిలో జనాలు కిటకిటలాడారు.... మొదటగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం విఘ్నేశ్వర పూజ, గోపూజ హోమములు యంత్ర జపములు వంటి కార్యక్రమాలు శాస్త్రోతంగా భక్తుల సమక్షంలో ఆలయ కమిటీ వారు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి భక్తి కీర్తనలు పటిస్తూ గ్రామమంతా భక్తులు తిరిగారు.

మున్సిపల్ వర్కర్స్ ధర్నా జయప్రదం చేయండి

విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాజా పిలుపు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బుద్దె రాజా పిలుపునిచ్చారు. స్థానిక అలంకార్ ధర్నా చౌక్ సెంటర్‌లో జరిగే మహా ధర్నా సందర్భంగా సోమవారం పాతబస్తీ, జెండా చెట్టు వద్ద ఉన్న శానిటరీ కార్యాలయం వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆప్కాస్‌ని రద్దుచేసి కాంట్రాక్టు వ్యవస్థను తీసుకురావాలని ప్రయత్నిస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్క కార్మికుడు, కార్మికురాలు వ్యతిరేకిం చాల్సిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్టర్స్ వ్యవస్థ ద్వారా కార్మికులు దీర్ఘకాలికంగా సాధించుకున్న హక్కులన్నీ కోల్పోతున్నారని, వాటిని తిరిగి కాపాడు కోవాలంటే పోరాటం తప్ప మరో మార్గం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు జక్కి జేమ్స్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కంచర్ల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జికోర్టు : విజయవాడ

IP 16/2024

Between
SK. షబ్బీర్ అలీ @ షబ్బీర్ - పిటిషనర్
And
R.R. Chicken Rep by its ప్రొప్రయిటర్
R.R. Ramana & 14 others – రెస్పాండెంట్స్
To
R-6 : SK. Adam, S/o. Shabbir Ali, R/o. D.No. 8-16-4, Wynchipet, Vijayawada-1.
R-7: B. Yedukondalu, R/o. Opp. Modern Tea Stall, Juice Stall, Church Center, Vidyadharapuram, Vijayawada.
R-8: Sabinkar Mahesh, S/o. Ramji, C/o. SM Chicken and Mutton, Kabela Center, Near Petrol bunk, Vijayawada.
R-9: Papidi Company Siva, R/o. K.L. Rao Nagar, Vijayawada.
R-10 : Adusumilli Subba Reddy, R/o. Kollaform Road, Bhavanipuram, Vijayawada.

పై నెంబర్ కేసులో, పై చూపిన శ్రీకోర్టు నందు **R6 to 10** అయిన మీకు అనేక పర్యాయములు శ్రీకోర్టు వారు నోటీసులు పంపినను మీకు తీసుకొనక, కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వు మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా, పై నెంబర్ కేసు **ది. 24-03-2025వ తేదీన** వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజున మీరు స్వయంగాకాని, మీ న్యాయవాది ద్వారాకాని పై చూపిన కోర్టునందు ఉదయం **10.30ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.
వాయిదా తేది : **24-03-2025**

Kurapati Anantha Babu, B.A. L.L.B., Advocate, cell : 9848458237, 9032404451.
Polisetty Santha Ram, B.A., L.L.B., Advocate, cell : 9866224410, 7013044463. Vijayawada.

లింకు డాక్యుమెంటు పోయినవి
నెం.7324/2006)

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటైన యన్.టి.ఆర్. జిల్లా, ఖుద్దూస్ నగర్, కేదారేశ్వరపేట, అపురూప ఆర్కేడ్ సెకండ్ ఫ్లోర్ యస్.ఎఫ్.3, డోర్ నెం.18-7-57రు కాపురస్తులు **కె.మునుస్వామి మందాడి ఏలియాస్ మునుస్వామి మందడి గారి కుమారుడు కామకోని రామయ్య (ఆధార్ నెం. 322657599062)** ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **10-04-2014**వ తేదీన దీవి శివరామబాబు గారి కుమారుడు దీవి వెంకట చంద్రశేఖర్ గారి వలన విక్రయ దస్తావేజు ద్వారా క్రయం పొంది, దానిని విజయవాడ ఎస్.ఆర్.వో. కార్యాలయంలో **డాక్యుమెంటు నెం. 3441/2014**రుగా రిజిష్టరు కాబడిన స్థిరాస్తి విజయవాడ కేదారేశ్వరపేట, ఖుద్దూస్ నగర్ లో గల ఆస్తికి మున్సిపల్ వార్డు నెం.16, దర్మిలా వార్డు నెం. 20, ప్రస్తుత మున్సిపల్ వార్డు నెం. 20బి, రెవిన్యూ వార్డు నెం. 8, బ్లాకు నెం. 4, ఎన్.టి.యస్.నెం. 29/డి, టి.యస్.నెం.33/58, అప్రూవల్ ప్లాన్ నెం. 21, కొత్త వార్డు నెం. 12, ప్లాటు నెం.2, పాత అసిస్మెంటు నెం.17319ఎ, దర్మిలా అసిస్మెంటు నెం. 17319ఎ/8, ఆ దరిమిలా అసిస్మెంటు నెం. 122984, న్యూ అసిస్మెంటు నెం. 123618, ప్రస్తుత అసిస్మెంటు నెం. 1073051095, పాత డోర్ నెం. 18-7-49, ప్రస్తుత డోర్ నెం. 18-7-57ర్లు దాఖలా ఆస్తికి **హద్దులు: తూ:** మున్సిపల్ రోడ్డు అ 37.0లు, **ద:** ప్లాటు నెం. 3రు దాఖలా డి. కోటేశ్వరరావు గారి ఆస్తి **ప:** ఎన్.టి.యస్.నెం.30 సత్తా వెంకట రత్నం గారి ఆస్తి, **ఉ:** ప్లాటు నెం. 1రు దాఖలా ఆస్తి. ఈ నాల్గు హద్దుల మధ్య చ.గ. 315.0లలో అనిర్దిష్టపు హక్కు చ.గ. 33.0లు మరియు అపురూప ఆర్కేడ్ అపార్టుమెంటు సందలి సెకండ్ ఫ్లోర్ యస్.ఎఫ్. 3ర్లు దాఖలా ప్లింతేరియా చ.అ. 645.0లు, కామన్ చ.అ. 20.0లు, పార్కింగ్ చ.అ.18.0లు స్థిరాస్తికి యజమానులై వున్నారు. అయితే ఈ ఆస్తికి సంబంధించిన **లింకు డాక్యుమెంటు నెం. 7324/2006,** విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో **29-04-2006**న రిజిష్టరు కాబడిన లింకు ఒరిజనల్ డాక్యుమెంటు పోయినవి. ఒకవేళ ఎవరికైనా దొరికిన యెడల వాటిని ఈ క్రింది తెల్పుబడిన చిరునామాలో గాని లేక స్వయంగా అప్పగించగలరు మరియు అలాగాక వాటిని దుర్వినియోగం లేక తాకట్టు పెట్టిన యెడల నా క్లయింటుకు ఎలాంటి సంబంధం లేదు మరియు ఒకవేళ ఎవరికైనా ఈ ఆస్తిపై ఆక్షేపణలు వున్నయెడల, ఈ తేది లగాయితు 7 రోజులలో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు మరియు నా క్లయింట్ ఈ ఆస్తిని యితరులకు విక్రయించుటకు విక్రయ దస్తావేజును వ్రాసి, రిజిష్టరు చేయుటకు సిద్ధముగా వున్నారు, కావున ఆ తదుపరి వచ్చు ఫిర్యాదులు నా క్లయింట్ను ఏ విధంగాను బైండ్ చేయజాలవని యిందు మూలముగా తెలియపర్చుచున్నాను.

G. SIVA PRASADA RAJU
B.Com., B.L., ADVOCATE & NOTARY
Regd.No: 5758,
23-5-6, Vandanapu Vari Street,
Satyanarayanapuram, VIJAYAWADA-520 011
Cell : 99480 84840

బందరు కాలువ నీరు కలుషితం

విశాలాంధ్ర-పమిడిముక్కల: విజయవాడ కృష్ణానది నుంచి బందరుకు తాగునీరు ప్రవహించే కాలువ కలిషితమై కనీసం పశువుల కూడా తాగుట లేదని రైతులు వాపోతున్నారు. బందరు కాలువ లో నీరు రంగు మారి నల్లగా ఉండి దుర్వాసన వస్తోందని అంటున్నారు. జలవనరుల శాఖ కంకిపాడు సెక్షన్ నుంచి గట్టు పై ఆక్రమణలు ఇళ్ళు నిర్మించుకుని వారు వాడే డ్రైనేజీ మురుగు నీరు బందరు కాలువ లోకి వదులుతున్నారని ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తి గా కోరవడిందని, బందరు కు తాగునీరు వెళ్ళేది ఈ కాలువ ద్వారానే వెళ్ళాలని సమీప గ్రామ ప్రజలు అంటున్నారు.సదరు కాలువ వెంబడి ఉన్న గ్రామాలైన పెనమకూరు,అమీనపురం వీరంకి ఐనంపూడి పామర్రు తదితర గ్రామాల మీదుగా బందరు చేరుతుంది. ఈ మద్య లో నీరు కలుషితమై రంగు రుచి మారిపోతుంది. ఇరిగేషన్ శాఖ లో సిబ్బంది కొరత కారణంగా పర్యవేక్షణ పూర్తి గా కోరవడింది. పెనమకూరు, అమీనపురం వీరంకి దారి ఒక మాదిరిగా ఉందని గతంలో ఐనంపూడి కి కాలువ గట్టు రహదారి బాగుండెదని ప్రస్తుతం చెట్లు,పుట్ల పెరిగి దారి పూడి పోయిందని వీరంకి చెందిన రైతు కోటేశ్వరరావు తెలిపారు. ఈ పరిస్థితుల్లో అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకుంటే బందరు(మచిలీపట్నం) ప్రజలకు మురుగు నీరే తాగాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

కొండలమ్మకు ప్రసాదం కవర్లు వితరణ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వేమవరంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు లడ్డు, పులిహోర ప్రసాదం ప్యాకింగ్ నిమిత్తం మచిలీ పట్నం సిఎంఆర్ షాపింగ్ మాల్ వారు అమ్మవారి దేవ స్థానానికి 4 టు 6 సైజు ప్రసాదం చిన్న కవర్లు 10 వేలు, 10టు 14 సైజు ప్రసాదం పెద్ద క్యారీ బ్యాగ్స్ 10 వేలు ప్రత్యేకముగా తయారు చేయించి శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఎంఆర్ షాపింగ్ మాల్స్ సిబ్బంది ద్వారా ఎం.డీ. మావూరి వెంకట రమణ కు ఈవో కొండలరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ ఇంకా దాతలు ఎవరైనా ఉంటే శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంకు కానుకలు సమర్పించాలని ఆయన కోరారు.

అన్న క్యాంటీన్లలో ఆర్ఓ వాటర్ ప్యూరిఫైయర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అయోధ్య నగర్ బుడమేరు కాలువ వదున్న అన్న క్యాంటీన్‌లో ప్రజలకు రక్షిత త్రాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్యూరిఫయర్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్లకు వచ్చే ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు నగరపాలక సంస్థ పరిధిలోని 11 అన్నా క్యాంటీన్లలోని ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్‌లను అమర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఎంసీ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారాన్ని అందించండి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారాన్ని అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కమిషనర్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా జోనల్ కార్యాలయాలతో పాటు 286 సచివాలయాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించినట్లు తెలిపారు. పజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 21 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీజే డాక్టర్ చంద్రశేఖర్, సీపీ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ సృజన, ఆర్ఎఫ్ఓ వెంకటేశ్వరరావు, అమృత పథకం జేడీ, ఇన్‌చార్జి ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ లత, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

'యువత పోరు' జయప్రదం చేయండి

విశాలాంధ్ర, పామర్రు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి, మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ సూచనతోపామర్రు వైస్సార్ పార్టీ కార్యాలయంలో పామర్రు మండల అధ్యక్షులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ప్రజాప్రతినిధులు నాయకులు ఈనెల 12 న మచిలీపట్నంలో తలపెట్టిన యువత పోరుగోడపత్రికనుసోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేడకరులతో మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసినఈ కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ.. విద్యార్థులకు, నిరుద్యోగులకు, యువతకు అండగా నిలుస్తూ మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిపిలుపుతో ఈనెల12న మచిలీపట్నం లో నిర్వహించబోయే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత పోరు కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగులు, యువకులు, కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు

చలివేంద్రం ప్రారంభించిన సర్పంచి గంగారత్న

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు చలివేంద్రాలను సర్పంచ్ సర్నాల గంగారత్నం సోమవారం ప్రారభించింది. ఈ కార్యక్రమం లో ఈవో రాజేంద్రప్రసాద్, టీడీపీ యు వనేత సర్నాల బాలాజీ,గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-పెడన: ఈనెల 17 నుండి పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఈఓ-2 వై వి హరనాథ్ తెలిపారు. పట్టణంలోని బట్ట జ్ఞానకోటయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు కేంద్రాలు, బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల, మదర్సా, చెన్నూర్ జడ్పీ పాఠశాలలో ఒక్కో కేంద్రం చొప్పున ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మొత్తం 456 మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 131 మంది మొత్తం 587 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు.

మూతబడ్డ అంగన్వాడీ కేంద్రాలు

విశాలాంధ్ర-కూచిపూడి : అంగన్వాడీ సిబ్బందికి కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాడ్యూటీఅమలుపరచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, యాప్ ద్వారాపనిభారం తగ్గించాలని, గత ప్రభుత్వంలో 42 రోజులపాటు నిర్వహించిన సమ్మె కాలంలో చేసుకున్న ఒప్పందాలను అమలు పరచాలనే తదితర సమస్యలతో రాజధానిలో రాష్ట్రవ్యాప్తంగా సోమవారంనిర్వహించినభారీ ఎత్తున నిరసన కార్యక్రమంతో అంగన్వాడి కేంద్రాలు మూతపడ్డాయి. దీనిలో భాగంగానే మండలంలోని 67 కేంద్రాలలో నాలుగునుంచిఆరులోపు కేంద్రాలు తప్ప మిగిలిన కార్యకర్తలు నిరసన ప్రదర్శనకు తరలివెళ్ళినట్లుసమాచారం ! దీనితో అధిక సంఖ్యలోరాజధానికి నిరసన ప్రదేశానికి తరలి వెళ్లడంతో కేంద్రాలు మూత పడ్డాయి. మోడల్ (హబ్) కేంద్రాల నిర్వహణపై అవగాహన సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి స్పందన కొరవడింది. మొవ్వమండలంలోని కూచిపూడి సెక్టార్ లో భట్ల పెనుమర్రు -3 కేంద్రం, నిడుమోలు

మూతపడ్డ కూచిపూడి అంగన్‌వాడి కేంద్రం

సెక్టార్లో నిడుమోలు-2 కేంద్రం, మొవ్వ సెక్టార్లో కాజ-2 కేంద్రాలను హబ్.సెంటర్లుగా ఎంపిక చేశారు వీటి నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే కార్యకర్తలు, ఆయాలు నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లడంతో నిడుమోలు కూచిపూడి సెక్టారులలో సమావేశానికి ఒక్కరు కూడా హాజరు కాలేదు. అయితే మొవ్వ సెక్టార్లో కేవలం నలుగురు మాత్రమే హాజరైనట్టు సమాచారం. ఇదే విషయాన్ని అధికారులు పేర్కొన్నారు.

పాఠశాలకు బల్లలు వితరణ

విశాలాంధ్ర-ఎ కొండూరు : గోళ్లమండలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంఈఓ-2 ఇ.కేశవరావు ఆధ్వర్యంలో 14 బల్లలను సోమవారం కాట్రగడ్డ ట్రస్టు సాయంతో అందించారని సీపీఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ పార్టీ పనులు నిమిత్తము గోళ్ళమందల తండా హరిజన వాడ గొల్ల మందల గ్రామాల్లో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు పాఠశాలలో కింద కూర్చొని విద్యను అభ్యసిస్తున్నారని వారిని చూసి ఒకింత బాధకు లోను అయ్యమని ఆన్నారు. వెంటనే కృష్ణారావుపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని స్టాండెడ్ కంపెనీ వారకి పాఠశాలలో విద్యార్థులు బల్లలు లేకుండా కింద కూర్చుని విద్యను అభ్యసిస్తున్నారని తెలిపామని దీంతో వారు బల్లలను బహుకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ వి. వెంకటేశ్వరరావు ఎస్ఎంసి చైర్మన్ కే. ఆదినారాయణ డి. సోమేశ్వరరావు సుశీల లక్ష్మీకాంత ఎస్ సత్యనారాయణ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

11వ వార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల పర్యటన

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలోని 11వ వార్డులోని నక్కల కాలువ ప్రాంతాంలో సోమవరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటించారు. ఈసందర్భంగా వార్డులో డ్రైనేజ్ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు నిర్లక్ష్యంగా వదిలేసిన నక్కల కాలువ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ సమస్యను శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు టిడిపి నాయకులు సయ్యద్ జబీన్, పట్టపు చిన్న, కరిముల్ల, సయ్యద్ గఫర్, వీరంకి వేణు, మోబిన్, శ్రీనివాస్, ప్రకాషరావు, మేకల ప్రసాద్, నరసింహారావు, మన్యం వెంకటేరావు, సుకూర్, పసుపులేటి రవి, సునీల్, క్రిష్ణ, శంకరరావు, బాబు , తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థులు

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో జరిగే 34వ రాష్ట్రస్థాయి అండర్ 16 బాలబాలికలకబడ్డీ పోటీలకునలుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు పి ఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం (ఇన్చార్జి) పసుపులేటి శివకోటేశ్వరరావు సోమవారం వివరించారు. మొవ్వ హైస్కూల్లో ఇటీవలజరిగినసబ్ జూనియర్స్ బాలబాలికల ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్స్ లో బాలికల విభాగంలోనందేటిసంకీర్త్య (7,ఏ సెక్షన్), బాలుర విభాగంలో ఇంగువ ప్రదీప్ కుమార్(8-ఏ సెక్షన్) దేగలశ్యామ్యూల్ (9-సి సెక్షన్) స్టాండ్ బై గా మెరుగుమాల బాల హర్షవర్ధన్ (7-ఏ సెక్షన్) ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయ కార్యదర్శి జాకీర్ అహ్మద్, ఉప కార్యదర్శి మేకారాణి పాఠశాల విద్యా కుటుంబం అభినందించారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా సోమవారం రెండవ సంవత్సరం విద్యార్థుల పరీక్ష కేంద్రాలను జిల్లా పరీక్షల కమిటీ (డి.ఇ.సి) అధికారులు కే నరసింహారావు, పి నాగ రవి సుమారుగంటన్నరసేపు కేంద్రాలలో గడిపి పరిశీలించగా, జిల్లా స్పెషల్ ఆఫీసర్ అరుణప్రభటీం కేంద్రాలను అరగంటకు పైగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

'ఫార్మకో విజిలెన్స్, ఔషధ దుష్ప్రభావాల రిపోర్టింగ్'పై వర్కు షాప్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక హిందూ ఫార్మసీ కళాశాలలో సోమవారం 'ఫార్మకో విజి లెన్స్ అండ్ ఔషధ దుష్ప్రభావాల రిపోర్టింగ్ 'పై వర్కుషాప్ నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంపీ నాగభూషణం తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కాటూరి మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ ఎ.మీనా కుమారి ఔషధాల మూలంగా వచ్చే దుష్ప్రభావాలను గుర్తించి యాడ్వర్స్ డ్రగ్ రియా క్షన్ (ఏడీఆర్)ఫారంలో వివరాలను ఎలా పొందుపర చాలి.. ఆ తరువాత ఏడీఆర్ ఫారంను ఆన్‌లైన్‌లో గానీ లేదా అందుబాటులో ఉన్న ఫార్మకో విజిలెన్స్ సెంటర్‌కు ఎలా పంపించాలి అనే విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, ఫార్మ.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మకాలజీ హెచ్ఓడీ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన చేనేత వస్త్రాలయం ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరిలో మరో నూతన చేనేత వస్త్రాలయం ప్రారంభం కానుంది. మంగళగిరి బైపాస్ ఆత్మకూరు జంక్షన్ వద్ద ఉన్న విజె కాలేజీ ప్రక్కన నూతనంగా సన్ ఫ్లవర్ హ్యాండ్ లూమ్స్ షోరూమ్ ప్రారంభం కానున్నదని నిర్వాహకులు తమ్మిశెట్టి హరి కృష్ణ తెలిపారు. ఈ హ్యాండ్లూమ్స్‌కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ చేతుల మీదుగా గురువారం ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. సన్ ఫ్లవర్ హ్యాండ్లూమ్స్ వద్ద ప్రతి గురువారం డాక్టర్ మాధవిలతచే ఉచిత హోమియో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానుట్లు నిర్వాహకులు తెలిపారు. అటు వస్త్రాలను, ఇటు వైద్య సేవలను మంగళగిరి ప్రజలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

అమనగంటి శ్రీరాములు త్యాగాలు మరువలేం: ఘంటసాల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏపీ ఎన్‌జీజీఓ అసోసియేషన్ సంఘం బలోపేతం విషయంలో కామ్రేడ్ అమనగంటి శ్రీరాములు చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు కొనియాడారు. కామ్రేడ్ అమనగంటి శ్రీరాములు 105వ జయంతి సభ స్థానిక ఎన్‌జీఓ హోమ్ నందు సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు సంఘానికి చేసిన సేవల గురించి రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, సీనియర్ కామ్రేడ్ నాగరాజు, నాయకులు శ్యాం సుందర శ్రీనివాస్ సుకుమార్, సయ్యద్ జానీబాషా, హనుమంతరావు, అనిల్ కుమార్, రాధారాణి, విజయలక్ష్మి, అంకమ్మరావు తదితరులు మాట్లాడారు.
అనంతరం సీనియర్ కామ్రేడ్ నాగరాజును సత్కరించారు. ఈ సభకు నగర అధ్యక్షులు సూరి అధ్యక్షత వహించారు.
ఈ కార్యక్రమంలో హనుమంతరావు, కోటేశ్వరరావు, పద్మజ, శైలజ, శ్రీధర్ రెడ్డి, నాగేశ్వరరావు, రామకృష్ణ, విజయ్, మరీలు కోటేశ్వరరావు, పద్మజ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-మంగళగిరి : నగరాలు, పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నియోజకవర్గ అధ్యక్షులు అన్నవరపు ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 24 నుంచి 10వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహించారన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఎటువంటి చర్యలు లేకపోవడం బాధాకరమని విమర్శించారు. వీటికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులంతా విజయవాడలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఆప్కాస్‌ను రద్దు చేసి కార్మికుల వేతనాలను మునిసిపల్ శాఖ ద్వారా చెల్లించాలని ప్రైవేట్ బడా కాంట్రాక్టర్లకు అప్పచెప్పొద్దని కోరారు. మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాల చెల్లింపులు, పనులు అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే కేటాయించాలని, ఇంజినీరింగ్ కార్మికులకు అర్హతను బట్టి సంక్షేమాలు అందజేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు అస్వస్థతకు గురైతే వారి కుటుంబ సభ్యులనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నందం బ్రహ్మేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి గండికోట దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే వ్యాధులు కట్టడి: షమా సుల్తానా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కేవలం అవగాహనతోనే అనేక వ్యాధులను కట్టడి చేయవచ్చని హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్ ఉమెన్ అండ్ చీఫ్ గైనకాలజిస్ట్ డాక్టర్ షమా సుల్తానా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని పుల్లడిగుంటలో ఉన్న ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలనందు 'మానసిక బలం-శారీరక ఆరోగ్యం' అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఫాగ్సీ మరియు గైనకాలజీ ఆబ్‌స్టేట్రీషియన్ గుంటూరు సొసైటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో మానసిక బలం- శారీరక ఆరోగ్యం సమపాళ్లలో ఉన్నప్పుడే ఆ వ్యక్తి దేనినైనా సాధించగలరని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ చాలా ముఖ్యమన్నారు. స్త్రీలు ఎదుర్కొనే సమస్యలకు నేటి ఆధునిక కాలంలో అనేక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి ముహభావం లేకుండా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత వైద్యులకు తెలిపి నయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని కళాశాల చైర్మన్ చందు రామారావు, ప్రిన్సిపాల్ డీవీవీఎస్ ఫణి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె.కిరణ్ కుమార్, డైరెక్టర్ చందు రవికుమార్, ప్రియదర్శిని కాలేజీ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, హోప్‌విన్ హాస్పిటల్స్ సిబ్బంది ఉన్నారు.

జోసిల్‌లో ముగిసిన 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర-మేడికొండూరు : మండల పరిధిలోని డోకిపర్రు గ్రామ పరిధిలో గల జోసిల్ కర్మాగారంలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ప్రతి సంవత్సరం మార్చి 4వ తేది నుంచి 10వ తేది వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు కంపెనీ యాజమాన్యం జరుపుతుంటారు. ఈ వారోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక అవగాహన కల్పించినట్లు సంస్థ సెక్రటరీ, డీజీఎం కోట రఘురాం తెలిపారు. తొలుత భద్రత వారోత్సవాలు పాటించే విధంగా కార్మికులచే ప్రతిజ్ఞ చేయించారు. వారోత్సవాల ముగింపులో భాగంగా సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోట రఘురాం మాట్లాడుతూ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల ఆరోగ్య దృష్ట్యా ప్రతి సంవత్సరం ప్రైవేట్ వైద్యశాల నిపుణులచే కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించడం జరుగుతుందన్నారు. బీపీ, షుగర్, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి కార్మికులకు ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ మేనేజర్ కుందుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం సహకారంతో ఈ సంవత్సరం ఎక్కడ కూడా ఎటువంటి ప్రమాదాలు జరగలేదని తెలిపారు. అత్యవసర సమయాల్లో కంపెనీ యాజమాన్యం కార్మికులందరికీ అందిస్తున్న సహాయ సహకారాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. విద్యుత్ పనులు చేసే కార్మికులు భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. భద్రతా వారోత్సవాలలో భాగంగా సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగస్తులకు పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు భద్రతపై వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రత్యేకంగా సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అడ్వైజర్లు రామినేని బెనర్జీ బాబు, యడ్లపాటి భాను ప్రసాద్, షేక్ జానీ భాష, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం : శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: బీసీల అభ్యున్నతే టీడీపీ లక్ష్యమని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికతో తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీగా మరోసారి రుజువైయిందని అన్నారు. బీసీల అభ్యున్నతికి పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అదే బాటలో సీఎం చంద్రబాబు కూడా బీసీలకు అత్యంత ప్రాధాన్యతని స్తున్నారని అన్నారు. బడుగు, బలహీనవర్గాలు కూడా ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం అవ్వాలని చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. బీసీలపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు, వేధింపులే అజెండాగా పెట్టుకుని గత వైసీపీ ప్రభుత్వం పాలించిందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి తన సామాజికవర్గానికి చెందిన వారితో అన్ని నామినేటెడ్ పదవులను భర్తీ చేసుకున్నాడు. నేడు కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఏ ప్రభుత్వం ఇవ్వని ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని నిరూపించారన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : హల్ ఎహ్సాన్ ఫౌండేషన్ విజయవాడ వారి సహకారంతో సోమవారం యర్ర బాలెం బసవతారకనగర్‌లో ఫౌండేషన్ కన్వీనర్ మొహమ్మద్ బకియతుల్లా ఆధ్వర్యంలో నిరుపేదలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 15 కిలోల బియ్యం, రెండు కేజీల పచ్చిశనగ పప్పు, కేజీ చింతపండు, కేజీ పంచదార, రెండు లీటర్ల నూనె, అరకేజీ కారం, 200 గ్రాముల పసుపు, దాల్డా ప్యాకెట్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ సభ్యులు నాగరాజు నాయుడు(ఇస్మాయిల్), షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : మండల టీడీపీ, జనసేన పార్టీల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం చిర్రావూరులో బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేశారు. తంకసాల సాయి కిరణ్ మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో కిరణ్ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ రూ.5,75,762లు చెక్కును, పరిమిశెట్టి నాగబాబు అనే బాలుడు అనారోగ్యం బారిన పడటంతో వారికి రూ.46,962లు మంజూరైన చెక్కు అందజేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షులు కాసరగడ్డ శ్రీనివాసరావు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు అంకం కాళీ కృష్ణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి లాల్ చందు, టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శి పిల్లి రమేష్, ముక్కుపాటి ఏసు ప్రసాద్, మొక్కపాటి వెంకట కృష్ణారావు, లింగాల వీరయ్య, బుల్లా రవి, మండల కార్యదర్శి హనుమ, పొంకా ముసలయ్య, పోకల శివయ్య, మానేపల్లి కిరణ్, జెట్టి రవి, మేడూరి ఆదిలక్ష్మి, తోట విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం 'డయల్ యువర్ డీఎస్పీ'

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు సౌత్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసు శాఖ పరిష్కారం చేయదగిన ఎటువంటి సమస్యనైనా ప్రజలు నేరుగా ఫోన్ ద్వారా తెలియజేసేందుకు ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ డీఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సౌత్ డీఎస్పీ జి.భానోదయ తెలిపారు. ఎటువంటి సమస్యనైనా 8688831375 నెంబర్‌లో తెలియజేయవచ్చన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించి టచిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సౌత్ సబ్ డివిజన్‌ను అవినీతి రహిత, రోడ్డు ప్రమాదరహిత డివిజన్‌గా నిలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఓపెన్ డ్రంక్, డ్రంక్ అండ్ డ్రైవ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్ వంటి కార్యకలాపాల కట్టడికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేకాట రాయుళ్లు మాచర్ల కోర్టుకు హాజరు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని ఇటీవల పేకాట కేసులో అరెస్ట్ చేసిన ముగ్గురు జూదరులను మాచర్ల జూనియర్ సివిల్ కోర్టులో సోమవారం హాజరుపరిచినట్లు విజయపురిసౌత్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామన్నారు.

నారాయణలో ప్రీ ప్రైమరీ కాన్ఫరెన్స్

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక నారాయణ స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్థాయి నుంచే పిల్లలకి యాక్టివిటీ బేస్ లెర్నింగ్ ద్వారా పాఠ్యాంశాలు చెప్పడం ద్వారా పిల్లలు చురుకుగా ఉండడమే కాకుండా సబ్జెక్ట్స్ సులభంగా నేర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సంవత్సరం పొడవున విద్యార్థుల పాఠ్యాంశాలలో నేర్చుకున్న అంశాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థి పురోగతి సాధనలను తల్లిదండ్రుల ఎదుట ప్రదర్శించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్.జి.ఎం. శ్రీనివాసులు రెడ్డి, ఏ.జీ.ఎం.లక్ష్మణ్ రెడ్డి, కోఆర్డినేటర్ రిహాని, ఇంచార్జ్ అనురాధ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ

విశాలాంధ్ర - దాచేపల్లి : ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని సోమవారం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు లెక్కలు, చరిత్ర, జంతు శాస్త్రం విభాగాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. 361 మందికి 355 మంది హాజరయ్యారు. తనిఖీ చేసిన వారిలో జిల్లా స్పెషలాఫీసరు కుంభా వేణు, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యుడు వెంకట నర్సయ్య ఉన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ బొబ్బిలి వెంకటేశ్వర్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ శివానాయక్ పర్యవేక్షించారు.

మాజీ ఉప సర్పంచి మృతి

విశాలాంధ్ర - దాచేపల్లి : నడికూడి పూర్వ పంచాయతీ మాజీ ఉప సర్పంచి సయ్యద్ హుస్సేన్ బీ (75) సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. హఠాత్తుగా అనారోగ్యానికి గురికావడంతో ఆమెను తీసుకొని కుమారులు పిడుగురాళ్ళ తీసుకెళ్లారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందారు. నారాయణపురంలోని ఇంటికి తీసుకొచ్చిన ఆమె మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బంధువులు, స్థానిక ప్రజలు, మత పెద్దలు పాల్గొన్నారు.

ఉహైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర- గుంటూరు: భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు, రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి, అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడింది. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దృఢత్వం, శక్తి, పనితీరును నిలుపుకుంటూ దూకుడు, అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

తెనాలిలో గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-తెనాలి : గుంటూరు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలనా దిశగా చర్యలు తీసుకుని స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెనాలి డీఎస్పీ బి.జనార్ధనరావు సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఇందులో భాగంగా స్థానిక గంగానమ్మపేట మున్సిపల్ కార్యాలయం పక్కనే వున్న కాలువకట్ట ఆటోస్టాండ్ వద్ద సోమవారం గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఆయన చెప్పారు. వారి నుంచి 1 కేజీ 500గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

'ఫీజుపోరు' జయప్రదం చేయాలి: బొల్లా

విశాలాంధ్ర - వినుకొండ : ఈ నెల 12న జరగనున్న ఫీజు పోరు అందోళన కార్యాక్రమన్ని జయప్రదం చేయాలని మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పిలుపునిచ్చారు. వైసీపీ కార్యాలయంలో విద్యార్థి విభాగం నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 'ఫీజుపోరు' పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన కింద రూ. 3,900 కోట్లు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తుందని, ఇంతవరకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం కారణంగా విద్యార్థులు చదువులు కొనసాగించలేక, పనులకు వెళ్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తుంటే వైసీపీ ఏ మాత్రం సహించబోదని, పోరాడుతుందని తెలిపారు. విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కార్‌పై నిరసనగా విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పార్టీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులు, పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధికార ప్రతినిధి ఎంఎన్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు అమ్మిరెడ్డి అంజిరెడ్డి, గంధం బాలిరెడ్డి, నాయకులు పగడాల వెంకటరామిరెడ్డి, రాజా, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్ట రామకృష్ణ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మాచర్ల : కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్, ది మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మిట్ట రామకృష్ణ జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు కృష్ణవేణి పాఠశాలలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నో పాఠశాలలో ఏర్పాటుచేసి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. తమ విద్యాసంస్థల్లో క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యాబోధన ఉంటుందన్నారు. క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో విద్యనందించడం తమ పాఠశాలల ప్రత్యేకత అన్నారు. విద్యారంగంలో ఎంతోమందికి ఉపాధ్యాయ అవకాశాలు కల్పించిన రామకృష్ణ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీధర్ గుప్తా, సదాశివ రాజు , హరిష్ చంద్ర, గౌరీ నాగజ్యోతి, శ్రీలక్ష్మీ రెడ్డి, ఆంజనేయనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మక్కా మసీదులో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - దాచేపల్లి : పవిత్ర రంజాన్ వేడుకల్లో భాగంగా ఉపవాసాలున్న ముస్లిం సోదరులకు అన్ని మసీదుల్లో ఇఫ్తార్ విందు ఇస్తున్నారు. దీనిలో భాగంగానే నడికూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో పని చేస్తున్న డీఈఓ షేక్ రషీద్, నడికూడి గ్రామీణ తపాలా కార్యాలయం ఏబీపీఎం షేక్ ఖలీదాబేగం దంపతుల కుమారుడు షేక్ మొహమ్మద్ షారుఖ్ సోమవారం రాత్రి స్థానిక మక్కా మసీదు పరిధిలో ఉపవాసాలున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. తొలుత ప్రత్యేక నమాజు చేశారు. అనంతరం షేక్ రషీద్ ను మత పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమాంలు అబ్దుల్ రహిమాన్, ఉమర్ ఫారూక్, .ముగ్గు మిల్లు వ్యాపారి సయ్యద్ సైజాన్, కౌన్సిలర్ షేక్ షరీఫ్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మౌలానా ముస్తఫా, మౌలానా ఫారూక్, మత పెద్దలు షేక్ సిలార్, షేక్ షబ్బీర్, షేక్ లాలా, సయ్యద్ మస్తాన్ వలీ, సయ్యద్ జాకీర్ హుస్సేన్, తండా బుడే, వలీ తో పాటు మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా కుటుంబరావు

విశాలాంధ్ర - దాచేపల్లి : తహశీల్దార్‌గా కుటుంబరావు సోమవారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు పిడుగురాళ్ళ తహశీల్దార్ మధుబాబు ఇన్చార్జిగా ఉన్నారు. తాజాగా కుటుంబరావు మళ్ళీ విధుల్లో చేరడంతో సిబ్బంది అభినందించారు

పాఠశాలకు కూలర్ల బహుకరణ

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం జి.శివ సుందర్ రెడ్డి వారి సోదరుడు జి.శివారెడ్డి ద్వారా మూడు టాటా కంపెనీ ఎయిర్ కూలర్లను బహుకరించారు. పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌కు వేసవికాలం ఇబ్బంది లేకుండా ఉండటానికి, ప్రస్తుతం నిర్మితమవుతున్న లైబ్రరీ రూములో ఉపయోగించడానికి వీలుగా వీటిని అందజేశారు. గతంలో కూడా పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన శివ సుందర రెడ్డి మాట్లాడుతూ గ్రామ వాసిగా భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని,తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి,పీసి చైర్మన్ జి. పున్నారావు, జి.శివారెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు నిధులు మంజూరు చేయిస్తా

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటాల జడ్పీ ఉన్నత పాఠశాలకు స్థలసేకరణ చేయించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని రాష్ట్ర శిల్పారామ అభివృద్ధి సంస్థ చైర్మన్ చేరెడ్డి మంజులారెడ్డి తెలిపారు. సోమవారం జడ్పీ పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల స్థల విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. అనంతరం పది విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు, ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాగర్, బుచ్చిరెడ్డి, లింగారెడ్డి, సుబ్బారావు, మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి మహాత్మ జ్యోతిరావు పూలే చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఉప్పాల భాస్కరరావు మాట్లాడుతూ మహిళల చదువుల కోసం సావిత్రిబాయి ఎంతో కృషి చేశారన్నారు. చిలకలూరిపేట బీసీ కులాలు ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న బీసీ భవన్ కోసం స్థలం మంజూరైందన్నారు. త్వరితగతిన బీసీ భవన్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరామన్నారు. బీసీ భవన్ నిర్మించాలని చిలకలూరిపేట నియోజకవర్గంలోని 70వేలబీసీ కులాల ప్రజల ఆకాంక్ష అన్నారు.. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మారుబోయిన శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా బీసీ ఉద్యోగ సంఘ ఉపాధ్యక్షులు బోటు శ్రీనివాస రావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కోటేశ్వరరావు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ముద్దపాటి సుబ్బారావు, బీసీ నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు

విద్యుత్ అధికారుల దాడులు

విశాలాంధ్ర - దాచేపల్లి : విద్యుత్ విజిలెన్స్ అధికారులు సోమవారం నగర పంచాయతీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ముమ్మరంగా దాడులు నిర్వహించారు. అందులో 49 మంది అధికారులు, 183 మంది సిబ్బంది పాల్గొన్నారు. వారంతా గృహాలు, వ్యాపారాలకు సంబంధించిన 4,754 సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో విద్యుత్‌ను వివిధ పద్ధతుల్లో అక్రమంగా వాడుతున్న 68 మందిపై కేసులు నమోదు చేశారు. రూ 3.70 లక్షల అపరాధ రుసుం వేశారు. ఈ దాడుల్లో ఈఈలు సీహెచ్ వెంకటేశ్వరరావు, నూతలపాటి సింగయ్య, డీఈఈలు రవికుమార్, వీరేశ్వరరావు, ఏఈలు కోటేశ్వరరావు, చంద్రశేఖర్, భగవాన్, సిబ్బంది వెంకట్రావు, రామిరెడ్డి, గాండ్ల గణేష్, షేక్ నాసర్, పాడి నరేష్, సీహెచ్ కోటేశ్వరరావు, శివనాగేంద్ర బాబు, రాజశేఖరరెడ్డి, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బొంత రాజీవ్‌కు డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ వాసి బొంత రాజీవ్‌కు ఓటీలో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో సోషల్ సర్వీస్ క్యాటగిరీలో గౌరవ డాక్టరేట్ అందుకున్నాడు. రాజీవ్ వినుకొండ లయోలాలో చదువుకొని గత 11 సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో 'ద సుధీర్ ఫౌండేషన్' స్థాపించి 125 మంది అనాథ, పేద విద్యార్థులకు నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు సోషల్ సర్వీస్ స్వచ్ఛంద సేవ నిర్వహిస్తున్నారు. రాజీవ్ తండ్రి బొంత కొర్నేలు వినుకొండ ఫారెస్ట్ గార్డు రిటైర్డ్ అయ్యారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలు స్వచ్ఛంద సంస్థలు' ద సుధీర్ ఫౌండేషన్‌కు ప్రజా ప్రతినిధులు, మేధావులు శుభాకాంక్షలు తెలుపుతూ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

పరీక్షా సామాగ్రి వితరణ



విశాలాంధ్ర-యద్దనపూడి: మండలం లోని లింగరావు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో పదవ తర గతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, 5000 రూపాయల విలువైన కిట్లను గుంటూరుకు చెందిన డిఎన్ఆర్ ఫ్రెండ్ సర్కిల్ తరఫున ప్రముఖ ఆడిటర్ డి.శ్రీనివాసరావు సోమ వారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అపెక్స్ విద్యాసంస్థల డైరెక్టర్ కె.నాగేశ్వరరావు, రాపూరి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు కె.వి.రా మిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీ4 సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : ప్రజల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలు, విద్యా ప్రమాణాలు తదితర అంశాలను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ4, కొన్ని రకాల సర్వేలను చేపట్టిందని, వీఆర్వోలు, సర్వేయర్లు, జేఎల్ఎమ్స్ ఉద్యోగులు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి పీ4 సర్వేని పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి అన్నారు . స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పీ4 సర్వే నిర్వహణపై సచివాలయ ఉద్యోగులకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజల ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని వారి జీవనప్రమాణాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహిస్తుందని, ప్రభుత్వమందించే పథకాలతో సర్వే నిర్వహిస్తున్నదని గ్రామాల్లోని ప్రజలందరూ సర్వేకి సహకరించాలని కోరారు.

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలోని ఇల్లు లేని నిరుపేద ప్రజలకు రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక కొండా వెంకటప్పయ్య కాలనీలోని మున్సిపల్ హైస్కూల్ వద్ద సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని కోరుతూ అర్జీలు కార్యక్రమం సోమవారం జరిగింది. నగరంలోని పేద ప్రజలు అధిక సంఖ్యలో నివసించే శివారు ప్రాంతమైన కొండా వెంకటప్పయ్య కాలనీ, వికలాంగుల కాలనీ పరిసర ప్రాంతాల్లో ఇల్లు లేని నిరుపేద ప్రజలు వేలాది మంది నివసిస్తున్నారన్నారు. వారందరికీ నివేసిన స్థలాలు రెండు సెంట్లు కేటాయించి వాటి నిర్మాణం కోసం ఐదు లక్షలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలను త్వరితగతిన కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, చిన్నపోతుల విజయకుమార్, మహిళా సమైక్య నగర ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మి, మున్సిపల్ యూనియన్ నాయకులు మిరియాల కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, ముఠా కార్మిక సంఘం నాయకులు చెంబెట్టి గోవిందు, అచ్చయ్య, అంకమ్మ, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అర్జీలను స్థానిక సచివాలయంలోని అధికారులకు అందజేశారు.

టీమిండియా అసాధారణ విజయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీలో అసాధారణ విజయం సాధించిన భారత క్రికెట్ జట్టుకు అవగాహన సంస్థ అభినందనలు తెలియజేస్తుందని ఆ సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో అన్నారు.

ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: చెత్తను సేకరించే వృత్తి నుంచి వ్యాపార రంగంలోకి ఎస్టీ యానాదులు మార్పు చెంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం వేస్ట్ పికర్స్‌కి జీవనోపాదులు మెరుగుపరుచుకునేందుకు వారికి నాలుగు చక్రాలు, మూడు చక్రాల బల్ల బండ్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి బి ఆర్ సి సంస్థ మీకు ఇచ్చిన బండ్లను వ్యాపార రంగంలో ఉపయోగ పెట్టుకుని అభివృద్ధి సాధించాలని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి చదివించాలని, ప్రభుత్వం కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా విద్య అందిస్తుందని ప్రభుత్వం, డిబిఆర్సి సంస్థ ఇస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసు కొని మీ జీవితాలలో మార్పు సాధిం చేందుకు మీరు కృషి చేయాలని, దానితో పాటు ప్రభుత్వం, కూడా మీ అభివృద్ధికి కృషి చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, నరస రావుపేట ఏరియా కోఆర్డినేటర్ తోకల సాంబయ్య, బల్ల బండ్లు హక్కుదారులు పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన హామీ ఇవ్వని కారణంగా ఈ నెల 11న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. స్థానిక 1వ డివిజన్ మస్టర్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్మికుల సమీకరణ కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ మున్సి పల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఇప్పటికే వివిధ రూపాల్లో మున్సిపల్ కార్యాలయం వద్ద, కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహిం చడం జరిగిందని, మంగళవారం విజయవాడ దర్నా చౌక్ వద్ద ధర్నా జరుగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు, పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్య తలు ఉండాలని, ప్రైవేట్ కంపెనీ/ ఏజన్సీలకు అప్పజెప్పొద్దని, ఔట్‌సో ర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికు లను పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరా లుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌లో ఎన్కాష్మెంట్, మూడు డీఏలు సత్వరం విడుదల చేయాలని, ఇంజనీ రింగ్ కార్మికుల వేతనాల పెంపుకై గత సమ్మెలో నాటి ప్రభు త్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేత నాలు పెంచివ్వాలని, జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలని, ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, గత 15 సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్లకు వేతనాలు పెంచలేదు. సత్వరం వీరి వేతనాలు పెంచాలని, ఏడాదికాలంగా పెండింగ్‌లో ఉన్న మరణించిన రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగ, కార్మికుల వలె ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మికుల రిటైర్‌మెంట్ వయస్సు 62యేళ్లకు పెంచాలని తదితర డిమాండ్లతో ధర్నా జరుగుతుందని తెలిపారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాశం వెంకటేశ్ డిమాండ్ చేశారు. స్థానిక గాంధీనగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర పేరుతో విద్యార్థులను కలసి మీటింగులు పెట్టి తాము అధికారంలోకి వచ్చిన 100 రోజులలోపే విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని, పిజి విద్యార్థులకు శాపంగా మారిన జివో నెంబరు 77ను రద్దు చేస్తామని హామీలిచ్చిన మాటల్ని నమ్మి అధికారంలోకి తీసుకువస్తే నేడు వారి నమ్మకాల్ని వమ్ము చేశారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను తెలుసుకుని అధికారులను మేల్కొలిపి సత్వర పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో గండు శివ, రవి, అఖిల్, తేజ తదితరులు పాల్గొని మాట్లాడారు.

జేఎంజే కళాశాలలో యువజనోత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : విద్యార్థినులు విద్యతో పాటు క్రీడా సాంస్కృతిక కార్య క్రమాలలో పాల్గొనడం అవసరమని అవి విద్యార్థుల మానసికాభివృద్ధికి దోహదపడతాయని ఇస్కఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు, సంగీత దర్శకుడు బొల్లిముంత కృష్ణ అన్నారు. తెనాలి జెయంజె మహిళా కళాశాలలో సోమవారం రాష్ట్రస్థాయి యువజన సాంస్కృతికోత్సవాలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఉత్సవ సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైనీ కె.పి అధ్యక్షత వహించారు. సభా ప్రారంభంలో ముఖ్య అతిధి బొల్లిముంత కృష్ణ, ప్రిన్సిపాల్ సిస్టర్ షైని కెపి, కల్చరల్ కమిటీ కన్వీనర్ డాక్టర్ దాసరి విజయలక్ష్మి లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కృష్ణ మాట్లాడుతూ, ఆటాపాటా మాటా సాంస్కృతిక ఉత్సవాలు విద్యార్థుల మనోవికాసాన్ని పెంపొందింపజేస్తుందని చెప్పారు. విద్యార్థినులు సాంస్కృతికంగా కృషి చేయాలన్నారు. వారి ప్రతిభను పెంపొందించుకోవాలన్నారు. అధ్యక్షత వహించిన డాక్టర్ సిస్టర్ మేరీ కెపి మాట్లాడుతూ, విద్యార్థినులు కృత్రిమ మేథస్సు యుగంలో మానవీయ విలువలు కాపాడుతూ సృజనాత్మకత పరిశోధనను పెంపొందించుకునేందుకు కృషి చేయాలని, ఆ ఆశయంతో జెయంజె కళాశాలలో క్రమం తప్పకుండా రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. కన్వీనర్ డాక్టర్ దాసరి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు కొంత సమయం ాంస్కృతిక కార్యక్రమాలకు కేటాయించుకోవాలని అన్నారు. ఉత్సవాలను గురించి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మేరి శారద మాట్లాడుతూ, ఈ ఉత్సవాలు మంగళవారం కూడా కొనసాగుతాయని చెప్పారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వం, శాస్త్రీయ, జానపద నృత్యాలు, లలిత సంగీతం తదితర పోటీలను నిర్వహించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా డాక్టర్ యన్.విమలాదేవి, కె.అరుణోదయం, డాన్స్ మాస్టర్ జె.శ్రీనివాస్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PREMANAND GUNTAGANI** (Old Name), S/o. **Guntagani Kondaiah**, Resident of Door No.1-34, New Water Tank Road, Tadikonda Village and Mandal, Guntur District - 522236, Andhra Pradesh. I have changed my name as **GUNTAGANI PREMANANDAM** (New Name) S/o. **Guntagani Kondaiah**. Hereafter my name is known as **GUNTAGANI PREMANANDAM** (New Name) S/o. **Guntagani Kondaiah**.

CHANGE OF NAME

I, **SHAIK AKHIL** (New Name) S/o. **Shaik Azaz** previously called as **MOHAMMAD SALMAN** (Old name), Resident of Door No:18-14-17, Chinna Bazar, Syed Khan Street, Lalapet, Guntur - 522003, Guntur District, Andhra Pradesh. I have changed my name as **SHAIK AKHIL** (New name). Hereafter I will be called as **SHAIK AKHIL** (New name).

ప్రకటన

ఫారం నెం.యుఆర్‌సి.2

యాక్ట్ లోని చాప్టర్ XXI యొక్క పార్ట్-1 క్రింద రిజిస్ట్రేషన్ కొరకు ఇవ్వబడుచున్న నోటీసు ప్రచురణ (కంపెనీల చట్టం, 2013 లోని 374(బి) సెక్షన్ మరియు కంపెనీల రూల్స్ 2014 రిజిష్టర్ చేయడానికి అధీకృతం చేయబడ్డ యొక్క రూల్ 4(1) అనుసరించి)

1. కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 366 లోని సబ్ సెక్షన్(2)ను అనుసరించి "లైలా న్యూట్రాస్యూటికల్స్" అను ఒక భాగస్వామ్య సంస్థను కంపెనీల చట్టం 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్-1 క్రింద ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా (కంపెనీ లిమిటెడ్ బై షేర్స్) రిజిష్టర్ చేయవలసిందిగా, రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6,7,8, సెక్టార్ 5, ఐయమ్‌టి మనేసార్, గుర్గాన్ జిల్లా(హర్యానా), పిన్ కోడ్ -122050, వారికి ఇక్కడ నుండి 15 రోజుల తరువాత మరియు 30 రోజులలోపు దరఖాస్తు చేయబడుతున్నదని ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడుచున్నది.

2. ప్రతిపాదిత కంపెనీ ప్రధాన అంశాలు ఈ విధంగా : ఎ) కంపెనీ యాక్ట్, 2013 యొక్క చాప్టర్ XXI లో పార్ట్1 లోని నిబంధనల ప్రకారం డి.నెం.40-15-14, సుదర్శన్ అపార్ట్‌మెంట్, బృందావన్ కాలనీ, లబ్బీపేట, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా (పాత కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010, ఇండియా వద్ద కార్యాలయము కలిగిన "లైలా న్యూట్రాస్యూటికల్స్" సంస్థకి సంబంధించిన అన్ని అస్తులు మరియు ఋణములతో సహా ప్రస్తుత వ్యాపారమును స్వాధీన పరచుకొనుట.

బి) ఆయుర్వేద లేదా యునాని ఔషధ తయారీ, అల్లోపతి ఔషధ తయారీ సన్నాహాలు, ఔషధాల తయారీలో ఉపయోగించే ఔషధ పదార్థాల తయారీ, యాంటీబయాటిక్స్, ఎండోక్రైన్ ఉత్పత్తులు, ప్రాథమిక విటమిన్లు, నల్లమందు ఉత్పన్నాలు, సల్ఫా మందులు మరియు ఫార్మా మరియు రసాయనాలకు సంబంధించిన అన్ని ఇతర వ్యాపారములను చేయడం.

3. ఉద్దేశింపబడుచున్న ఈ కంపెనీ యొక్క మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీలను డి.నెం.40-15-14, సుదర్శన్ అపార్ట్‌మెంట్, బృందావన్ కాలనీ, లబ్బీపేట, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా (పాత కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010, ఇండియా వద్ద చూడవచ్చు.

4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్న యెడల రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6,7,8, సెక్టార్ 5, ఐయమ్‌టి మనేసార్, గుర్గాన్ జిల్లా(హర్యానా), పిన్ కోడ్ -122050 వారి కార్యాలయానికి పంపిస్తూ, నకలును మా ఫర్మ్ రిజిస్టర్డ్ ఆఫీస్‌కు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోగా పంపించవలసినదిగా కోరుచున్నాము.

సం/- లైలా న్యూట్రాస్యూటికల్స్
జి.వి.కె. రంగరాజు, జి. గంగరాజు, జి. రామరాజు & జి.లైలా
పార్టనర్స్ & అప్లికెంట్స్

ప్రదేశం : విజయవాడ
తేది : 11-03-2025

VIRAT CRANE INDUSTRIES LTD.,
CIN No : L74999AP1992PLC014392
D.No 25-18-54, Opp: Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, Guntur -522004. ✆ 0863-2223311 e-mail ID : vcil@cranegroup.in, Web: www.cranegroup.in

Dear Shareholder(s),

Subject: Transfer of Dividend and respective equity shares of the company in case of Unclaimed Dividend in previous 7 (seven) consecutive years to Investor Education and Protection Fund (IEPF).

As our long term valued Shareholder, we would like to inform you that in terms of the provisions of Section 124(5) and other applicable provisions of the Companies Act, 2013 ("the Act") and the Rules framed there under [including any amendment(s) /modification(s) / re-enactment(s) thereof], all Unpaid / Unclaimed Dividend for a period of 7 (seven) consecutive years, are required to be transferred by the Company to the Investor Education and Protection Fund (IEPF) established by the Central Government. Further, Section 124(6) of the Act, read with Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016 ("the said Rules") require that all Shares in respect of which Dividend has not been paid or claimed for 7 (seven) consecutive years or more, shall also be transferred by the Company to IEPF. Full details of such Unclaimed Dividends are updated by the Company on the website of Ministry of Corporate Affairs (MCA) and on the website of the Company at **https://viratcraneindustries.com/**

Accordingly, the Company is required to transfer to IEPF authority, of all the Equity Shares along with dividend against which the Interim Dividend for the Financial Year 2017-18 has remained Unclaimed / Unpaid for seven years. Hence the company has to transfer the above said Interim dividend and respective shares upon completion of 7 (seven) years since declaration of dividend in the F.Y2017-18 i.e., by, **1st April, 2025** to IEPF.

Our records indicate that Dividend against Equity Shares held in your name has remained Unpaid/Unclaimed. You are therefore requested, to claim the Unpaid / Unclaimed Dividend due to you by making an application as per attached enclosure immediately to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents, on or before due date, preferably by Thursday, **27th March, 2025**.You are requested to note that if the Dividend amounts are not claimed by **Thursday,27th March,2025,** or such other date, as may be applicable under the law, the Company will be compelled to transfer the Dividend along with respective Equity Shares (whether held in physical or electronic form) to IEPF, without any further notice, by following the due process as provided in the said Rules, which is provided in the said Rules, which is as under:-

(1) If you hold Equity Shares in physical form: Duplicate Share Certificate(s) will be issued and Equity Shares will be transferred to IEPF. The Original Share Certificate(s) which is registered in your name and is / are held by you will automatically stand cancelled and be deemed non –negotiable.

(2) If you hold Equity Shares in electronic form: Your Demat Account will be debited for the Equity Shares liable to be transferred to IEPF.

However, after the transfer of Equity Shares to IEPF, you may claim from IEPF authority, both Unclaimed Dividend amount(s) and the Equity Shares, by making an online application in the prescribed e-Form IEPF-5 and by sending physical copy of the same duly signed (as per registered specimen signature) along with requisite documents enumerated in the said e-Form IEPF-5 to the Nodal Officer of the Company at its Registered Office for verification of the claim or to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents of the Company, for verification of your claim. We shall send a verification report to IEPF for refund of Unclaimed Dividend amount(s) and transfer of the Equity Shares back to the credit of the concerned Shareholder. The said Rules and the Application Form (e-Form IEPF-5), as prescribed by the MCA for claiming back the Equity Shares / Unpaid Dividend(s) are available on the website of MCA at www.iepf.gov.in.

Please note that no claim shall lie against the Company in respect of Unclaimed Dividend(s) and Equity Shares transferred to IEPF in terms of the said Rules. You are requested to take immediate necessary action, in order to avoid getting your Equity Shares compulsorily transferred to IEPF.

Kindly contact the company/our registrar and share transfer agent if you have any queries at the following address/es's:

Company Secretary,
Virat Crane Industries LTD,
D.No:25-18-54, Opp: CBNP Works,
Main Road, Sampath Nagar,
Guntur-522004. Tel No: 0863-2223311.
Date : 10-03-2025
Place : Guntur

Bigshare Services Private LTD,
306,3rd Floor, Amruthaville,
Opp:Yasodha Hospital,Somajiguda,
Hyderabad-500082

For Virat Crane Industries Limited
sd/- Adi Venkata Rama.R
(Company Secretary & Compliance Officer)

రేపటి 'యువత పోరు'ను విజయవంతం చేయండి: ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విద్యార్థుల సమస్యల పరిష్కార దిశగా ఈ నెల 12వ తేదీన జరిగే 'యువత పోరు' అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుంటూరు తూర్పు నియోజక వర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, నగర అధ్యక్షురాలు షేక్.నూరి ఫాతిమా వైఎస్సార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మంగళదాస్ నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో యువత పోరుకు సంబంధించిన పోస్టర్‌ను వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వినోద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ విద్యార్థులకు చెందిన రూ.3,900 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వినోద్ మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలో విప్లవాత్మకమైన సంస్కరణలతో సర్వత్రా వెలుగులు విరజిమ్మిన విద్యారంగం నేడు కూటమి పాలనలో నీరుగారిపోయిందని విమర్శించారు. ఇదే వైఖరి అవలంబిస్తే విద్యార్థులు తిరగబడక తప్పదని హెచ్చరించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బస్టాండ్‌లో పారిశుధ్యం అధ్వాన్నం

విశాలాంధ్ర – వినుకొండ : ప్రజా సేవే మా కర్తవ్యం అంటూ ఆర్టీసీ అధికారు లు, స్వచ్ఛభారత్ అంటూ మున్సిపల్ అధికారులు గాంభీరాలు పలకటమే గాని వాస్తవ రూపంలో పరిశుభ్రత ఎక్కడా కనిపించడం లేదని ప్రయాణికులు విస్తు పోతున్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రధాన ముఖ ద్వారాలు వద్ద పారిశుధ్యం తీవ్రస్థాయిలో లోపించి బస్టాండ్‌లోకి వచ్చి పోయే ప్రయాణికులు ముక్కులు మూసుకొని వెళుతున్నారు. మూత్ర విసర్జన టాయి లెట్స్‌లో నీటి సరఫరా సక్రమంగా లేక దుర్గంధం వెదజ ల్లుతూ ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా ఆర్టీసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. తక్షణం అధికారులు స్పందించి బస్టాండ్ ఆవరణలో పారిశుధ్యం మెరుగుపరచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నూతన మెగా ఎలక్ట్రికల్ ఆటో ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు ఆటోనగర్ లోని బజాజ్ షోరూంలో నూతన మెగా ఎలక్ట్రికల్ ఆటోను ది గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు మంగా శ్రీనివాసరావు, బ్రేక్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ చార్జింగ్‌తో నడిచే వాహనం అందుబాటులోకి రావడం ఆటో డ్రైవర్స్‌కు మంచి అవకాశమని అన్నారు. ఈ ఆటోకు 5 యూనిట్లు చార్జింగ్ పెట్టి సుమారు 251 కిలోమీటర్లు సుదీర్ఘ ప్రయాణం చేయవచ్చని చెప్పారు. ప్రయాణికులు ఆటోలో విలాసవంతంగా ప్రయాణం చేయడానికి తోడ్పడుతుందని అన్నారు. నగరంలో ఎలక్ట్రికల్ పాయింట్లు ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంగా శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు కూరాకుల రాంప్రసాద్, గడ్డిపాడు, ఆటోనగర్, జీజీహెచ్ ఆటో స్టాండ్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

దళితుల లంక భూములు కబ్జా చేసిన వారిని శిక్షించాలి

కాబోతు ఈశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం రాయపూడి గ్రామానికి చెందిన ఏడుగురు దళిత రైతుల లంక భూములను అన్యక్రాంతం చేసి అక్రమంగా రాయించుకున్న రాయపాటి ఏడుకొండలను తక్షణమే శిక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు డిమాండ్ చేశారు. రైతులకు పీఎం కిసాన్ డబ్బులు పడకపోవడం వల్ల సంబంధిత అధికారులను కలవగా వారు రికార్డులో మీ పేరు నమోదు కావడంలేదని, రాయపాటి ఏడుకొండలు పేరుతో ఉన్నదని చెప్పేసరికి దళిత రైతులు ఏం చేయాలో అర్థం కాక దీనస్థితిలో ఉన్నారని వాపోయారు. ఈ మేరకు దళిత రైతులకు న్యాయం చేయాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో దళిత రైతులను కలుపుకుని సోమవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. స్పందించిన కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి భూకబ్జాదారుడిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశాలిస్తా మని హామీ ఇచ్చినట్లు నాయ కులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పెంటాల కుమారి, బాధిత రైతులు కంభంపాటి దేవుని దయ, కంభంపాటి లక్ష్మి, కంభంపాటి బుల్లెమ్మ, ఉబ్బపల్లి కోటేశ్వరమ్మ, కంభంపాటి స్వామి, కారసార వీరమ్మ, కంభంపాటి బుల్లమ్మాయి పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర – వినుకొండ : గ్రాడ్యుయేట్ అమలు చేయాలని మినీ సెంటర్లో మెయిన్ సెంటర్‌గా మారుస్తూ జీవో ఇవ్వాలని కోరుతూ సోమవారం అంగన్వాడి వర్కర్స్ ఆధ్వర్యంలో తహశీల్దార్ సురేష్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్ సీనియర్ నాయకురాలు ఎస్.ప్రసన్నాంబ మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్స్ అనేక సేవలు అందిస్తున్నారు. అంగనవాడి సెంటర్ల నిర్వహణకు రకరకాల పెట్టుబడులు పెట్టి సెంటర్లు నిర్వహిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని ఆమె అన్నారు. అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కొరకు గతంలో 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాము. సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు 2024 జులైలో వేతనాలు పెంపు ఇతర సమస్యల పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. 20 వేల రూపాయలు మినిట్స్‌లో ఉంటే మట్టి ఖర్చులు కేవలం 15 వేల రూపాయలు ఇచ్చారు. నేటి వరకు మినీల జీవో ఇవ్వలేదు. మిగిలిన సమస్యల పరిష్కారం కాలేదు. కావున బడ్జెట్ సమావేశాల సందర్భంగా కూటమి ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రసన్నాంబ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ షకీల, షేక్ మున్ని, ఉమా శంకరి, ఎన్.నీరజ, కే.పద్మ, ఎస్.కే. నీలిమ, ఏఐటీయూసీ నాయకులు బూదాల శ్రీనివాసరావు, కొండ్రపుట్ల సుభాని, రాయబారం వందనం, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

భాష్యం స్ప్రింగ్ ఫెస్ట్‌లో వక్తలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ఎప్పుడు సంసిద్ధంగా ఉండాలని, అప్పుడే ఉన్నత విజయాలు సాధించగలమని ప్రముఖ వైద్యులు, నియోనటాలజిస్ట్ జి.కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. భాష్యం ఐఐటి ఫౌండేషన్ అకాడమీ ఆధ్వర్యంలో గోరంట్ల భాష్యం రామసేతు క్యాంపస్‌లో సోమవారం జరిగిన స్ప్రింగ్ ఫెస్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలు సాధించే క్రమంలో ఒత్తిడి సహజమని ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తూ, ప్రణాళికాబద్ధంగా మీ దినచర్యను రూపొందించుకుంటే దీనిని అధిగమించవచ్చన్నారు. మరో అతిథి ప్రముఖ గైనకాలజిస్ట్, డాక్టర్ పద్మజ మాట్లాడుతూ విద్యార్థి జీవితం ఎంతో విలువైందని, సెల్ ఫోన్స్, సోషల్ మీడియా వంటి వాటికి బానిసలు కాకుండా చదువుపై దృష్టిసారించాలన్నారు. భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి భాష్యం విద్యా సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. అందుకే చదువు మాత్రమే కాకుండా వారికి ఆసక్తి ఉన్న అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ ఒత్తిడి లేని విద్యా విధానానికి నాంది పలికామన్నారు. తొలుత అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థినీ, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

రంజాన్ తోఫా మళ్లీ ప్రారంభించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: 2014లో ముస్లింల పండగను మరింత ఆనందంగా మార్చేందుకు రంజాన్ తోఫా అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని మూలన పడేసిందని, రంజాన్ పండుగను పేదలకు దూరం చేసిందని వివరించారు. మళ్లీ రంజాన్ తోఫా పథకాన్ని పునరుద్ధరించాలని సీఎం చంద్రబాబు నాయుడుని కోరారు. ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో ముస్లింలకు 5423 కోట్ల రూపాయలు కేటాయించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మైనార్టీల గుంటూరులో 3 మైనార్టీ హాస్టల్స్ ఉన్నాయని, ఇవన్నీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. మైనారిటీ హాస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం కోసం స్థలాలు ఉన్నాయని, ప్రభుత్వం దీనిపై నివేదిక తెప్పించుకోవాలని కోరారు. సిఎస్ఆర్ ఫండ్స్ ఇచ్చేందుకు కొందరు దాతలు సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

మహిళా సాధికారతే ధ్యేయం : టీడీపీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతే ధ్యేయంగా పనిచేస్తుందని జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని సీఎం చంద్రబాబు మహిళా దినోత్సవం రోజున తెలిపారు. మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజామాష్టారు, భీమినేని వందనాదేవి, కంచర్ల శివరామయ్య పాల్గొన్నారు.

మాగులూరి ఫౌండేషన్ సేవలు మరవలేనివి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెదకూరపాడు 75 తాళ్లూరు ప్రాథమిక సామాజిక ఆరోగ్య కేంద్రాలలో సోమవారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు డాక్టర్ ఆదిత్య విద్య పాల్గొని మాట్లాడుతూ మాగులూరి ఫౌండేషన్ సేవలు మరువలేమని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు నాదెండ్ల కల్పన, ఆంధ్ర ప్రసాదు కొండవీటి ప్రసాదు కుంచనపల్లి కిరణ్ కుమార్ సరిపుడి కుమారి తదితరులు పాల్గొన్నారు

మరణం లేని స్త్రీమూర్తి సావిత్రిభాయి పూలే



విశాలాంధ్ర-పొన్నూరు : మరణం లేని స్త్రీమూర్తి సావిత్రిభాయి పూలే అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యురాలు అంగలకుదురు దుర్గభవాని అన్నారు. స్త్రీలకు చదువు అవసరం లేదు వారు ఇంటి పనికి..వంట పనికి పరిమితం అని బానిసగా చూసే రోజుల్లో పూలే తను విద్య నేర్చుకొని స్త్రీలకు విద్య బోధించిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. సోమవారం పొన్నూరు సీపీఐ కార్యాలయం వద్ద సావిత్రిభాయి పూలే వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. దేవరకొండ కోటేశ్వరమ్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం దుర్గాభవాని మాట్లాడుతూ భారత దేశంలో విద్య నేర్చుకున్న మొదటి వ్యక్తి సావిత్రిభాయి పూలే అని, స్త్రీలకు మొట్టమొదటి పాఠశాల దేశంలోనే మొదటి పాఠశాల స్థాపించి విద్య బోధించిన సంఘ సంస్కర్త అన్నారు. 1831లో మహారాష్ట్రలోని సతారా జిల్లాకు చెందిన నైగావ్‌లో జన్మించారని, 9 సంవత్సరాల ప్రాయంలోనే జ్యోతిరావు పూలేతో వివాహం జరిగిందని తెలిపారు. జ్యోతిరావు పూలేతో కలిసి అస్పృశ్యులకు విద్యాబోధన కోసం తను అవమానాలు పడుతూ స్త్రీలకు విద్య నేర్పించారని, కార్మికులు రైతుల కోసం రాత్రి పాఠశాల స్థాపన చేశారని అన్నారు. ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం నిరంతరం పని చేసిన సావిత్రిబాయి పూలే ఒక సంఘ సంస్కర్తగా చరిత్రపుటల్లో శాశ్వతంగా నిలిచిందని కొనియాడారు. ప్లేగు బాధితులకు సేవ చేస్తూ వ్యాధి సోకి సావిత్రిబాయి పూలే 1897లో ఆమె మరణించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య సభ్యులు అంగలకుదురు వెంకటేశ్వరమ్మ, ఆరేటి పూజిత, గుర్రపుశాల బుచ్చమ్మ, ఎం.ప్రమీల, దేవరపల్లి వెంకటరత్నం, షేక్ నజీర్ నీసా తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బీఎస్పీని ఏపీలో బలోపేతం చేయాలని బీఎస్పీ జాతీయ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతం అన్నారు. సోమవారం విజయవాడ ఎన్టీఆర్ కాలనీలోని ఎవెన్యూ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర కార్యకర్తల సదస్సు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ రాంజీ గౌతం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలతో ఏర్పాటైన బహుజన సమాజ్ పార్టీ విధి విధానాలు క్షేత్ర స్థాయిలోకి తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ పటిష్ట కోసం అహర్నిశలు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బహుజనులకు రాజ్యాధికారం దక్కినప్పుడే ఆర్థిక, రాజకీయ, సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఏపీలో కూడా పార్టీ కోసం బలమైన నిర్మాణం చేస్తారని, నూతన అధ్యక్షుడి ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం,రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాలు కార్పొరేట్లకు కొమ్ముకాస్తుయని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. ఈ దశలో ప్రజలు ప్రత్యామ్నాయంగా బహుజన సమాజ్ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఏపీలో బహుజన సమాజ్ పార్టీ బలమైన శక్తిగా ఆవిర్భవిస్తుందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు బండెల గౌతం కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సహాయ సహకారాలతో ఆంధ్రప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర కో-ఆర్డినేటర్లు జే.పూర్ణచంద్రరావు, భక్తాపంరజ్యోతి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన దగ్గర నుంచి బీసీలకు అన్యాయం జరిగిందని, బీసీ కులగణన ఏపీలో జరిపేంతవరకు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని బీసీ కులగణన సాధించి తీరుతామన్నారు. ఎస్సీఎస్టీ బీసీ మైనారిటీల ఐక్యత కోసం బహుజన సమాజ్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అర్జే మల్లిక్, చిత్ర సేన, గురప్ప, సత్యం, తిరుపతిరావు, అంపావతిని గోవిందు, చందనూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌కు అరుణ

విశాలాంధ్ర-గూడూరు : కృష్ణాజిల్లా గూడూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు నుండి మాస్టర్స్ అథ్లెట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నేషనల్ లెవల్ లో బెంగళూరు నందు నిర్వహించిన 4ఇ400 మీటర్స్ రన్నింగ్ నందు మొట్టమొదటి స్థానంలో నిలచి గోల్డ్ మెడల్ ను, 4ఇ100 మీటర్స్ నందు సిల్వర్ మెడలను కైవసం చేసుకుని ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా పేరును జాతీయస్థాయిలో మార్మోగేలా చేసిన మత్తి అరుణకి పాఠశాల విద్యా కుటుంబం ఘనంగా స్వాగతం పలికింది. విద్యార్థినీ విద్యార్థులకు ఒక చక్కని ఇన్స్పిరేషన్ గా నిలిచిన అరుణ గారిని విద్యార్థులు మరియు పాఠశాల విద్యా కుటుంబం అందరూ ఊరందరికీ తెలిసేలా ఘనంగా ర్యాలీ నిర్వహించి తమ యొక్క అభిమానాన్ని చాటుకున్నారు. మరియు అరుణ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ వారి నిర్వహించు ఇంటర్నేషనల్ గేమ్స్ ఇండోనేషియా నందు జరుగు పోటీలకు ఎంపిక కాబడినందుకు ప్రధానోపాధ్యాయులు మరియు డి వై ఓ మరియు గూడూరు గ్రామానికి సంబంధించిన విద్యావేత్తలు మరియు ప్రముఖులు అందరూ మత్తి అరుణకి తమ అభినందనలను ప్రశంసలను అందించారు.

యువత వ్యక్తిత్వ వికాసం పై

అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): యువత వ్యక్తిత్వ వికాసం పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాస్ చెప్పారు. కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని ఎం ఎస్ ఆర్ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఎస్ కే పి వి హిందూ హైస్కూల్, ఎంఎస్ఆర్ స్కూల్స్ కు చెందిన 10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తూనికుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి జ్ఞానం సంపాదించాలని, సంపాదించిన జ్ఞానంతో ఉన్నతి సాధించాలని ఆయన సూచించారు. కేబీఎన్ కళాశాల ద్వారా వివిధ రకాల కోర్సులలో విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అత్యుత్తమ విద్యను అందిస్తున్నామన్నారు. తమ కళాశాలలో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే ఏఐ టెక్నాలజీతో విద్యా బోధన అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.హిందూ హైస్కూల్ ఎమ్మెస్సార్ పాఠశాలల్లోనీ పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు కేబీఎన్ ఫైన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులు అడిగిన వివిధ రకాల ప్రశ్నలకు నివృత్తి చేశారు. హిందూ హై స్కూల్స్ కమిటీ కోశాధికారి డాక్టర్ గోళ్ళ బాబా విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదివి తల్లిదండ్రులకు విద్యనభ్యసించిన పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి నారాయణ రావు మాట్లాడుతూ ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో తమ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయిలో ప్రథమం, దేశస్థాయిలో 13వ ర్యాంకు సాధించటం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. రామకృష్ణ, కేబీఎన్ ఫైన్ అధ్యాపక సిబ్బంది, హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరావు, ఎమ్మెస్సార్ స్కూల్ ప్రధానోపాధ్యాయిని పి. శ్యామల తదితరులు పాల్గొన్నారు.

సామాజిక వికాసానికి తోడ్పడాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నూతన సాంకేతిక పరిజ్ఞానం సామాజిక వికాసానికి ఉపకరించాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్ సుధీర్ అన్నారు. ఆ కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్' అంశంపై వారం రోజుల పాటు జరిగిన వర్క్‌షాప్ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలతో ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం జరిగిన ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు తమతమ రంగాలకు సంబంధించిన సాంకేతిక విజ్ఞానాన్ని తెలుసుకోవాలన్నారు. దానిపై పట్టు సాధించాలన్నారు. తద్వారా నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలని సూచించారు. విభాగాధిపతి డాక్టర్ ఎం రంగారావు మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే వివిధ సాంకేతిక నమూనాలను విద్యార్థులు తయారు చేశారన్నారు. టెలికమ్యూనికేషన్ శాఖ వైర్‌లెస్ ప్లానింగ్ కమిషనర్ ఆఫీసర్ పద్మజా దివాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు వినూత్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొట్టి సురేంద్రకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణ కుమార్, కన్వీనర్ ఎస్‌కే మహ్మద్‌సుభానీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనిదినాలు కల్పించాలి

విశాలాంధ్ర-గన్నవరం : ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పనులను 200 రోజులు కు పెంచాలని, రోజువారీ కూలీ రూ.700 చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు కృష్ణా జిల్లా గన్నవరం మండలం అల్లాపురం గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం మహా సభ సోమవారం ఉదయం మన్నెం గోపాలకృష్ణ అధ్యక్షతన అల్లాపురం గ్రామంలో దళిత వాడలోని అమరవీరుల స్థూపం వద్ద జరిగింది అనంతరం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది అధ్యక్షునిగా మన్నెం గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా మాదవరపు రంగమ్మ, కార్యదర్శిగా మాదవరపు వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి గా ఒరుగంటి నాగేశ్వరమ్మ , మన్నెం లెనిన్ కమిటీ సభ్యులు గా మన్నెం గోపాలకృష్ణ, బడుగు గౌరీ శంకరరావు, మన్నెం లక్ష్మీ, మన్నెం జ్యోతి, మన్నెం సుభాషిణీ, మన్నెం శ్రీనువాసరావు లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొండా వీరాస్వామి,తిరివీది సుబ్బారావు, మన్నెం గోపాల కృష్ణ, బడుగు గౌరీ శంకరరావు బొర్రా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైజాగ్‌ను ప్రకాశవంతంగా మార్చిన బ్లెండర్స్ ఫ్యాషన్ టూర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): ఫ్యాషన్, టెక్నాలజీ, వినోదాన్ని మిళితం చేసి వైజాగ్‌లో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ వైభవోపేతంగా జరిగింది. ఈ సాయంత్రం ఫ్యాషన్ యొక్క భవిష్యత్తు కు జీవం పోస్తూ తమన్నా భాటియా షోస్టాపర్‌గా రన్‌వే పై నడవగా అక్షత్ బన్సల్ యొక్క ఫ్లోనీ మనసులను దోచుకుంది. అద్భుతమైన ఆవిష్కరణలు ఆవిష్కృతమవుతున్నప్పుడు రిత్విజ్ యొక్క ప్రత్యక్ష సంగీత ప్రదర్శన ఉత్సాహాన్ని తారా స్థాయికి చేర్చింది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో నిర్వహించిన బ్లెండర్స్ ప్రైడ్ఫ్యాషన్ టూర్ ఒక అద్భుతమైన ప్రదర్శనగా నిలిచింది. అక్షత్ బన్సల్ యొక్క కలెక్షన్ ఏఐ జనరేటెడ్విజువల్స్, 3డి-మోడల్డ్ ఎలిమెంట్స్, అత్యాధునిక వస్త్రాలతో రన్‌వేను విప్లవాత్మకంగా మార్చింది. తమన్నా భాటియా యొక్క షోస్టాపింగ్ వాక్ రన్‌వేను సజీవంగా మార్చింది. చెఫ్ మొహమ్మద్ ఆషిక్ యొక్క ఆహ్లాదకరమైన వంటకాలు, రిత్విజ్ యొక్క హై-ఎనర్జీ బీట్‌లు శైలి, ఆవిష్కరణ, లయతో కూడిన మంత్రముగ్ధమైన సాయంత్రాన్ని సంపూర్ణం చేశాయి

తంబి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుడివాడ : ఏపియూడబ్ల్యూజే అనుబంధం గుడివాడ ప్రెస్‌క్లబ్ సభ్యులు దండబత్తిన జోషఫ్ తంబి మరిన్నీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గుడివాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షా, కార్యదర్శులు గుడపాటి రాజు, మహమ్మద్ జెబీఉల్లాలు అన్నారు. సోమవారం స్థానిక ఎన్‌జీఓ హోమ్‌లో ఏపియూడబ్ల్యూజే సభ్యులు తంబి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పాత శ్యామ్‌తో కలసి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుడపాటి రాజు, జెబిఉల్లాలు మాట్లాడుతూ ఏపియూడబ్ల్యూజే సభ్యుడిగా కొనసాగుతున్న తంబి యూనియన్ తరుపున విలేకర్ల సమస్యలపై అనేక పోరాటాలలో పాల్గొని మంచి గుర్తింపు తెచ్చుకున్నడని, అయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుడపాటి గోపాలకృష్ణ, కనపర్తి సురేష్‌బాబు, చాట్రగడ్డ విజయ్‌ప్రసాద్, ఓలేటి రాజేష్, ఎల్.శ్యామ్, నత్త చంద్రశేఖర్, గౌతమ్, రాంబాబు, రేమల్లి నీలకాంత్, తదితరులు పాల్గొన్నారు.